జిజిహెచ్‌లో మూడో రోజు ధర్నా చేపడుతున్న సెక్యూరిటీ గార్డులు, సూపర్‌వైజర్లు

ఉద్యోగులకు అందని వేతనాలు

- ప్రతినెలా వేతనాల కోసం ఎదురుచూపులు

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

ఏడు రోజులైనా ప్రభుత్వ ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు ఇప్పటి వరకు వేతనాలు అందలేదు. కొన్ని ప్రభుత్వ కార్పోరేషన్లు సంస్థల్లో పని చేసే ఉద్యోగులకు రెండు, మూడు నెలలయినా వేతనాలు అందడం లేదు. వేతనాలు అందకపోవడంతో ఉద్యోగులు ప్రభుత్వ పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. గత కొన్ని నెలలుగా ప్రభుత్వ ఉద్యో గులకు ఉపాధ్యాయులకు సక్రమంగా వేతనాలు అందని పరిస్థితి నెలకొంది. ఒకటో తారీకు నుండి పదో తారీకు వచ్చినా ఉద్యోగులకు వేతనాలు చేతికి అందడం లేదు. ఉద్యోగులకు వేతనాలు అందక పోవడంతో వారికి సంబం ధించిన ప్రతి నెల చెల్లించాల్సిన బ్యాంకు ఇఎంఐలు ఇతరత్రా అవసరాలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్న పరిస్థితి ఉంది. ఐదో తారీకు దాటుతున్నా వెంటనే బ్యాంకుల్లో ఇఎంఐలు కట్టకపోతే వెంటనే వారికి జరిమానా విధిస్తారు. రెండు మూడు నెలలు కట్టకపోతే నోటీసు ఇస్తారు. జిల్లాలో ఉద్యోగులకు ఉపాధ్యా యులకు వేతనాలకు సంబం ధించిన బిల్లులు ట్రెజరీ ద్వారా ఆర్థిక శాఖకు పంపిన వేతనాలు సకాలంలో జమ కావడం లేదు. మరోపక్క జిల్లా నీటి యాజమాన్య సంస్థ డిఆర్‌డిఎ హౌసింగ్ కార్పొరేషన్ వంటి సంస్థల్లో పనిచేసే ఉద్యోగులకు మాత్రం సకా లంలో వేతనాలు ఇవ్వడం లేదు. వీటిలో పని చేసే ఉద్యోగులకు రెండు నెలలు మూడు నెలలైనా వేతనాలను ఇవ్వడం లేదు. ఇంకా మిగిలిన కొన్ని సంస్థల్లో పని చేసే ఉద్యోగుల పరిస్థితి మరింత దారుణంగా ఉంది. కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు వేతనాలు చెల్లింపులో తీవ్ర జాప్యం జరుగుతుంది. సకాలంలో వేతనాలు చెల్లించాలని ప్రభుత్వాన్ని ఉద్యోగులు, ఉపాధ్యాయులు విన్నవించు కుంటున్నారు.

జీతాలను వెంటనే చెల్లించాలి

- యుటిఎఫ్ జిల్లా నేత రవికుమార్

ఉద్యోగులు ఉపాధ్యాయుల సంబంధించిన జీతాలను వెంటనే చెల్లిం చాలని డిమాండ్ చేశారు. ఇప్పటివరకు జీతాలను చెల్లించకపోవడంతో ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ప్రతి నెల ఇలాంటి పరిస్థితి నెలకొంది అన్నారు. జిల్లాలో అనేక మండలాల్లోని ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు జీతాలను చెల్లించలేదన్నారు. ఒకటో తారీకులోగా ఉపాధ్యాయుల జీతాలను వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ప్రభుత్వాస్పత్రి సెక్యూరిటీ గార్డులు, సూపర్‌వైజర్లకు

పెండింగ్ జీతాలివ్వాలి

- సిఐటియు ఓల్డ్ సిటీ నాయకులు
- మూడో రోజు కొనసాగిన ధర్నా

ప్రజాశక్తి - కర్నూలు హాస్పిటల్

జిజిహెచ్‌లోని సెక్యూరిటీ గార్డులు, సూపర్‌వైజర్లకు పెండింగ్‌లో ఉన్న మూడు నెలల జీతాలు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని సిఐటియు ఓల్డ్ సిటీ కమిటీ కార్యదర్శి విజయ్ డిమాండ్ చేశారు. సోమవారం జిజిహెచ్‌లోని గాంధీ విగ్రహం వద్ద సెక్యూరిటీ గార్డులు, సూపర్‌వైజర్లు సెక్యూరిటీ కార్యాలయం నుంచి సూపరింటెండెంట్ కార్యాలయం ముందు ఉన్న గాంధీ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. మూడోరోజూ సిఐటియు నగర అధ్యక్షులు అబ్దుల్ దేశాయి అధ్యక్షతన ధర్నా చేపట్టారు. సిఐటియు నగర ఉపాధ్యక్షులు రాజశేఖర్, సిఐటియు నగర ప్రధాన కార్యదర్శి ఎం.రామాంజనేయులు (విజయ్) పాల్గొని మాట్లాడారు. సెక్యూరిటీ గార్డులు, సూపర్‌వైజర్లకు పెరిగిన డిఎ కలిపి మూడు నెలల జీతాలు ఇవ్వాలని కోరారు. కార్మికులు 3 రోజులుగా పోరాటం చేస్తున్నా హాస్పిటల్ అధికారులు, ఏజెన్సీ యాజమాన్యం పట్టించుకోకపోవడం సిగ్గుచేటన్నారు. పని చేసి జీతం అడిగితే ఎక్స్‌పర్ట్ ఏజెన్సీ యాజమాన్యం ఏజెంట్‌గా వ్యవహరిస్తున్న సూపర్‌వైజర్ ఫిరోజ్ ఖాన్‌ను జీతాలు అడిగితే 'మీ అంతు చూస్తాను. మిమ్మల్ని ప్రత్యేకించి డ్యూటీలో లేకుండా యజమానితో చెప్పి తొలగిస్తాన'ని బెదిరింపులకు పాల్పడుతున్నారని చెప్పారు. మహిళ కార్మికుల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్నారని విమర్శించారు. వీరి వేధింపులు తాళలేక నలుగురు సెక్యూరిటీ గార్డులు, కార్మికులు ఒత్తిడికి లోనై గుండెపోటుతో ఆస్పత్రిలో చేరారని తెలిపారు. ఇంకొంతమంది కార్మికులు ఇంటి బాడుగలు, కిరాణం షాపుల్లో అప్పులు కట్టలేక, కుటుంబాలు పస్తులు ఉన్న రోజులు కూడా ఉన్నాయని చెప్పారు. కుటుంబాన్ని పోషించుకోవడానికి డ్యూటీ తర్వాత వేరే పని చేసుకున్నా డ్యూటీ నుంచి తొలగిస్తామని వేధిస్తున్నారని తెలిపారు. హాస్పిటల్ అధికారులకు, ఏజెన్సీ యాజమాన్యానికి సూపర్‌వైజర్ గురించి ఎన్నిసార్లు చెప్పినా అతని ప్రోత్సహించడం తప్ప కార్మికుల పక్షాన మాట్లాడిన పరిస్థితి లేదని చెప్పారు. ఆస్పత్రి అధికారులు, ఏజెన్సీ వారు స్పందించి కార్మికులకు పెంచిన విడిఎ కలిపి 3 నెలల పెండింగ్ జీతాలు ఇప్పించాలని కోరారు. అనంతరం కలెక్టర్‌ను స్పందనలో కలిసి వినతిపత్రం అందజేశారు. రామకృష్ణ, కుమార్, రమేష్, రవికుమార్, కార్మికులు పాల్గొన్నారు.

కల్లూరు సబ్ రిజిస్ట్రార్ అరెస్టు

- రిమాండ్ విధించిన ఎసిబి కోర్టు

ప్రజాశక్తి - కర్నూలు క్రైం

కల్లూరు సబ్ రిజిస్ట్రార్ పి.అరుణ్‌కుమార్ అవినీతి పాల్పడుతున్నారన్న ఆరోపణలపై ఎసిబి అధికారులు సోమవారం ఆయనను అరెస్టు చేశారు. ఈ మేరకు ఎసిబి డీఎస్పీ శివనారాయణస్వామి సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. శివనారాయణ స్వామి కథనం మేరకు... ఈ ఏడాది ఏప్రిల్ 27, 28న కల్లూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఎసిబి అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో అనధికారిక నగదు రూ.59,300లు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో లభించడంతో స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో పని కోసం వచ్చిన పలువురు వ్యక్తులను విచారించి వారి వాంగ్మూలాలను ఎసిబి అధికారులు నమోదు చేసుకున్నారు. ఎసిబి అధికారులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అరుణ్ కుమార్ అవినీతిపై బలమైన సాక్ష్యాధారాలు లభించడంతో సోమవారం ఆయనను అరెస్టు చేశారు. నిందితుని కర్నూలు ఎసిబి కోర్టులో హాజరు పరుచగా జడ్జి ఈనెల 21 వరకు రిమాండ్ విధించినట్లు ఎసిబి డీఎస్పీ తెలిపారు. మరింత లోతైన సమాచారం రాబట్టడం కోసం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం తనిఖీ సమయంలో హాజరైన ఇతర సిబ్బందిని కూడా విచారిస్తామని ఆయన పేర్కొన్నారు.

జిఒ 134ను అమలు చేయండి

- ఎంపీ సంజీవ్‌కుమార్ వైద్య విద్యార్థుల వినతి

ప్రజాశక్తి-కర్నూలు క్రైం

వైద్య ఆరోగ్య , కుటుంబ సంక్షేమ శాఖ విడుదల చేసిన జిఒ ఎంఎస్ నెంబర్ 134 ను అమలు చేయాలని కర్నూలు యునాని మెడికల్ కళాశాల వైద్య విద్యార్థులు సోమవారం కర్నూలు ఎంపి డాక్టర్ సంజీవ్ కుమార్‌ను కోరారు. ఈ మేరకు వారు వెంకటరమణ కాలనీలోని ఎంపి కార్యాలయంలో ఆయనకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ కర్నూలులోని డాక్టర్ అబ్దుల్ హక్ యునాని మెడికల్ కాలేజ్ ఇంటర్న్‌షిప్‌కు విద్యార్థిని విద్యార్థులు ప్రభుత్వ జనరల్ హాస్పిటల్‌లో వివిధ విభాగాలలో అనుమతి ఇవ్వాలని కోరారు. దీనికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వ జిఒ ఎంఎస్ నెంబర్ 134,ఎంహెచ్, ఎఫ్ఎం 16-06-2022 ను జారీ చేసిందని తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రి సూపరిన్‌టెన్‌డెంట్‌తో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

ఎంపీకి వినతిపత్రం అందజేస్తున్న వైద్య విద్యార్థులు

24 శాతం సర్వీసులే అందుతున్నాయి

- సచివాలయాల సేవలపై కలెక్టర్ అసంతృప్తి - స్పందనలో బాధితుల అర్జీలు స్వీకరణ

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

సచివాలయంలో ద్వారా కేవలం 24శాతం సర్వీసులు అందుతున్నాయని జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వరరావు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎందుకు ఇంత తక్కువగా సర్వీసులు అందుతున్నాయని జిల్లా పరిషత్ సిఇఒను ప్రశ్నించారు. ప్రజలకు మెరుగైన సర్వీసులు అందేలా దృష్టి సారించాలని కోరారు. సోమవారం కలెక్టరేట్లోని సునయన ఆడిటోరియంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో ప్రజల నుండి వినతులను కలెక్టర్ స్వీకరించారు.. జాయింట్ కలెక్టర్ రామ సుందర్ రెడ్డి, జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్పందన అర్జీకి సంబంధించి ఎండార్స్‌మెంట్ స్పష్టంగా లేనందువల్ల, ఫోటోలు అప్లోడ్ చేయక పోవడం వల్ల రీఓపెన్ అవుతున్నాయన్నారు. ఎండార్స్‌మెంట్ స్పష్టంగా ఉండాలని, సమస్య పరిష్కారం గురించి దరఖాస్తుదారునితో మాట్లాడి, ఆ ఫోటో అప్లోడ్ చేయాలన్నారు. జిల్లా అధికారులు స్పందన దరఖాస్తులను జాగ్రత్తగా పరిశీలించాలని ఆదేశించారు. మ్యారేజ్ సర్టిఫికెట్స్ పెండింగ్ లేకుండా గడువులోపు అందజేయాలని కలెక్టర్ ఆదేశించారు. కన్సిస్టెంట్ రిటన్స్ యాప్ కింద నమోదు చేసిన పాఠశాలల్లో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. మండల స్పెషల్ ఆఫీసర్లు, తహశీల్దార్లు, ఎంపిడిఒలు, జిల్లా అధికారులు మండలాలకు వెళ్ళినప్పుడు అక్కడ స్కూల్స్‌ను సందర్శించి మధ్యాహ్న భోజనం తనిఖీ చేయాలని ఆదేశించారు.

10న పెన్షన్-జిపిఎఫ్ అదాలత్ నిర్వహణ

ఈనెల 10న కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియంలో పెన్షన్-జిపిఎఫ్ అదాలత్‌ను నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమాన్ని ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వరరావు పిలుపునిచ్చారు .కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో స్పందన కార్యక్రమం అనంతరం జిల్లా అధికారులతో ఈ అంశంపై కలెక్టర్ మాట్లాడారు. ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఈ కార్యక్రమం ఉంటుందన్నారు. జిపిఎఫ్ కు సంబంధించిన మిస్సింగ్ క్రెడిట్స్ లేదా నామినీకి సంబంధించిన సమస్యలు కానీ, పెన్షన్‌కు సంబంధించిన ఇబ్బందులు ఏమైనా ఉంటే వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు జిల్లా అధికారులు, మండల స్థాయి అధికారులు వారి పరిధిలో ఉన్న ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులకు ఈ సమాచారాన్ని తెలిపి, వారిసమస్యలను పరిష్కరించుకునేలా తగిన సహకారం అందించాలని కలెక్టర్ సూచించారు.

స్పందనలో వినతులను స్వీకరిస్తున్న కలెక్టర్ కోటేశ్వరరావు

వైసిపి కార్యకర్తలు, అభిమానుల మధ్య కేక్ కట్‌చేస్తున్న ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి

ఘనంగా ఎమ్మెల్యే శ్రీదేవి జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-పత్తికొండ

పత్తికొండ పట్టణం వైసిపి కార్యాలయంలో పత్తికొండ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి జన్మదిన వేడుకలు సోమవారం వైసిపి శ్రేణులు ఘనంగా నిర్వహించారు. పత్తికొండ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి వైసిపి శ్రేణులు, అభిమానుల మధ్య కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. పత్తికొండ ఎంపిపి నారాయణ దాసు వైస్ ఎంపిపి బలరాం సర్పంచ్ కొమ్ము, దీపిక వైసిపి అధికార ప్రతినిధి శ్రీరంగడు, వైసిపి నాయకులు బాబుల్ రెడ్డి, బనగాని శ్రీనివాసులు, బళ్లారి మోహన్ కృష్ణ పత్తికొండ డిఎస్‌పి శ్రీనివాసులు, అర్బన్ రూరల్ సిఐ లు మురళీమోహన్, రామకృష్ణారెడ్డి, ప్రభుత్వ అధికారులు పత్తికొండ, తుగ్గలి, మద్దికేర , కృష్ణగిరి, వెల్దుర్తి, ఎంపిపిలు సర్పంచులు వైసిపి నాయకులు కార్యకర్తలు ఎత్తున పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

వినతులు స్వీకరిస్తున్న ఎస్‌పి సిద్దార్థ్ కౌశల్

చట్టపరంగా న్యాయం చేస్తాం : ఎస్‌పి

ప్రజాశక్తి-కర్నూలు క్రైం

స్పందన కార్యక్రమం ద్వారా స్వీకరించిన ఫిర్యాదులపై త్వరితగతిన స్పందించి చట్టపరంగా న్యాయం చేస్తామని కర్నూలు ఎస్‌పి సిద్ధార్థ్ కౌశల్ అన్నారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో స్పందన కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి స్పందన కార్యక్రమానికి వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. స్పందన కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 101 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఎస్‌పి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సెబ్ అడిషనల్ ఎస్‌పి కృష్ణకాంత్ పటేల్, అడిషనల్ ఎస్‌పి అడ్మిన్ డి.ప్రసాద్ , డిఎస్‌పి యుగంధర్ బాబు పాల్గొన్నారు.

10న పెన్షన్-జిపిఎఫ్ అదాలత్ నిర్వహణ

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

ఈనెల 10న కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియంలో పెన్షన్-జిపిఎఫ్ అదాలత్‌ను నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమాన్ని ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వరరావు పిలుపునిచ్చారు .కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో స్పందన కార్యక్రమం అనంతరం జిల్లా అధికారులతో ఈ అంశంపై కలెక్టర్ మాట్లాడారు. ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఈ కార్యక్రమం ఉంటుందన్నారు. జిపిఎఫ్ కు సంబంధించిన మిస్సింగ్ క్రెడిట్స్ లేదా నామినీకి సంబంధించిన సమస్యలు కానీ, పెన్షన్‌కు సంబంధించిన ఇబ్బందులు ఏమైనా ఉంటే వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు జిల్లా అధికారులు, మండల స్థాయి అధికారులు వారి పరిధిలో ఉన్న ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులకు ఈ సమాచారాన్ని తెలిపి, వారిసమస్యలను పరిష్కరించుకునేలా తగిన సహకారం అందించాలని కలెక్టర్ సూచించారు.

16న జిల్లా యూత్ ఫెస్టివల్‌ను తిలకించండి : కలెక్టర్

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

ఈ నెల 16న కర్నూలు సిల్వర్ జూబ్లీ కాలేజీలో నిర్వహించనున్న జిల్లా యూత్ ఫెస్టివల్‌ను తిలకించి ఆనం దాన్ని పొందాలని జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వర రావు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సోమవారం సునయన ఆడిటోరియంలోని స్పందన కార్యక్రమం అనంతరం జిల్లా యువజ నోత్సవం 2022 (డిస్ట్రిక్ట్ యూత్ ఫెస్టివల్) కు సంబంధించిన పోస్టర్లను జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఆవిష్క రించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా యువజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నవంబర్ 16న ఉదయం 10 గంటల నుండి సిల్వర్ జూబ్లీ ప్రభుత్వ కళాశాల, కర్నూలులో జిల్లా యూత్ ఫెస్టివల్‌ను నిర్వహిస్తున్నా మన్నారు. కూచిపూడి, భరతనాట్యం, కథక్ వంటి శాస్త్రీయ నృత్యాలు, శాస్త్రీయ సంగీతం, ఆధునిక నృత్యం, మోనో యాక్షన్, వెంట్రిలాక్విజం, వయోలిన్, పెయింటింగ్, ఫ్యాన్సీ డ్రెస్ కాంపిటీషన్స్‌లో యువతీ యువకులు పాల్గొని ప్రదర్శనలు ఇవ్వనున్నారని, ప్రజలు యూత్ ఫెస్టివల్‌లో పాల్గొని ఆనందాన్ని పొం దాలని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సెట్కూర్ సిఇఒ పి.వి.రమణ, డిఆర్ఒ నాగేశ్వర రావు, ప్రొబేషనరీ డెప్యూటీ కలెక్టర్లు ఎన్.మనోజ్ రెడ్డి, జివి.రమణ కాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

స్పందనకు అనూహ్యస్పందన

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

కర్నూలు మున్సిపల్ కౌన్సిల్ హాల్‌లో సోమవారం నిర్వహించిన స్పందనకు ప్రజల నుండి అనూహ్య స్పందన లభించింది. కర్నూలు నగర పాలక సంస్థ కమిషనరు భార్గవ్ తేజ అర్జీలను పరిశీలించి వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఇందులో ప్రధానంగా పందిపాడు నివాసులైన ఎస్‌సి ఈశ్వరమ్మ ఇంటి కాంపౌండ్ స్థలంలో కాలువ వేసినట్లుగా తెలిపి, కాలువను , కల్వర్ట్ ను సరిచేయించాలని కమిషనర్ ను అభ్యర్థించారు. గీతానగర్ వాస్తవ్యులు అయిన లక్ష్మన్న తమ వీధిలో డ్రైనేజి వలన ఆకాలనీ వాసులు ఇబ్బంది పడుతున్నారని, అందువలన డ్రైనేజి రిపేరు పనులను చేయాలని కోరారు. మాధవి నగర్, టైపిస్ట్ కాలనీ, బృందావన్ నగర్, డాక్టర్ కాలనీ, ఎన్‌టిఆర్ కాలనీ వాసులు తమ సమస్యలను వివరించారు. అర్జీలు అందజేశారు. కార్యక్రమంలో కర్నూలు నగర పాలక సంస్థ అడిషనల్ కమిషనర్ పివి.రామలింగేశ్వర్ ,డిప్యూటీ కమిషనర్ ఎస్‌వి.రమాదేవి, ఎస్ఇ శేషసాయి , సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, సానిటరీ సూపర్‌వైజర్ నాగరాజు ,మేనేజర్ చిన్న రాముడు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

చిట్టెమ్మకు నగదును అందజేస్తున్న కమిషనర్ భార్గవ్‌తేజ్

కెఎంసిసెక్యూరిటీ గార్డు భార్యకు ఆర్థిక చేయూత

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్ : కర్నూలు నగరపాలక సంస్థ లో సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తున్న కె.నల్లన్న ఈ ఏడాది అక్టోబర్ 26న రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయం పాఠకులకు విధితమే. ఇంటికి పెద్దగా ఉన్న కె.నల్లన్న ఆకస్మిక మతితో వారి కుటుంబం దిక్కులేనిదైంది. ఆయన కుటుం బాన్ని ఆదుకునే దిశగా కర్నూలు నగరపాలక అధికారులు సిబ్బంది తమ వంతు సహాయంగా రూ.1,08,600ల నగదును ఆయన భార్య చిట్టెమ్మకు కర్నూలు నగరపాలక సంస్థ కమిషనర్ ఎ. భార్గవ్ తేజ సోమవారం స్పందన కార్యక్రమంలో అందజేశారు. కమిషనర్ మాట్లాడుతూ మేమిచ్చే ఈ డబ్బులను మీ సొంత విషయాలకు లేదా ఏదైనా ఆర్థిక అభివృద్ధి కోసం ఉపయోగిం చుకోవాలని చిట్టెమ్మకు సూచించారు. మా అధికారులతో కలుస్తూ ఉన్నట్లయితే నగరపాలక సంస్థ తరపున మీ కుటుంబానికి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. అదనపు కమిషనర్ పివి.రామలింగేశ్వర్, డిప్యూటీ కమిషనర్ రమాదేవి, సిటీ ప్లానర్ ప్రదీప్ కుమార్, టిట్కో డిఇ పెంచలయ్య, మేనేజర్ చిన్న రాముడు, నల్లన్న కూతురు రాధ ఉన్నారు.

ఈడిగ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ జిడి.కల్పకు వినతిపత్రం ఇస్తున్న కార్మికులు

సమస్యలకు ఎదురొడ్డి నిలవాలి : గోవిందు

ప్రజాశక్తి-కర్నూలు క్రైం: ఎలాంటి సమస్య ఎదురైనా దాన్ని ఎదురొడ్డి నిలిచి గెలవాలే కాని బయపడరాదని కర్నూలు ప్రభుత్వ డైట్ కళాశాల అధ్యాపకులు మువ్వా గోవిందు అన్నారు. సోమవారం ఆయన పలువురు పేద విద్యార్థులకు ఉచితంగా నోట్ బుక్స్ పంపిణీ, ఆర్థికసాయం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ... జీవితంలో విద్య ఎంతో ప్రాధాన్యతను సంతరించు కుందని, దాన్ని సాధించే క్రమంలో ఎదురయ్యే సమస్యలను ధైర్యంగా ఎదురొడ్డి ముందుకు సాగాలన్నారు. భయపడరాదని చెప్పారు. భయపడితే సమస్య పరిష్కారం కాదని చెప్పారు. ప్రతిదానికో పరిష్కారం ఉంటుందని, దాన్ని వివేచనతో గుర్తించాలన్నారు. 'పేదరికంలో పుట్టడం తప్పుకాదని పేదరికంలో చావరాదు" సూక్తిని గుర్తెరిగి నడచుకోవాలన్నారు. జీవిత వికాసానికి విద్య ఆయుధమని తాను విశ్వసిస్తున్నానన్నారు. అందుకే పేద విద్యార్థులకోసం ప్రతినెలా తన జీతం నుంచి కొంతమొత్తాన్ని ఖర్చు చేస్తున్నానని తెలుపారు. ఈ మేరకు విద్యార్థులకు బియ్యం, పుస్తకాలు, అద్దెకోసం ఈ మొత్తాన్ని వెచ్చిస్తుంటానని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులైన బసవరాజు, మోహన్ , బ్రహ్మయ్యకు ఆర్థిక సాయం అందజేశారు. విద్యార్థులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు

విద్యార్థినికి పుస్తకాలు అందజేస్తున్న మువ్వా గోవిందు

'గీత కార్మికులకు బాసట జగనన్న'

ప్రజాశక్తి-కర్నూలు క్రైం

కల్లు గీత కార్మికులకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి బాసటగా నిలుస్తున్నారని ఎపి స్టేట్ ఈడిగ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ జిడి.కల్పన అన్నారు. ఈ మేరకు సోమవారం నంద్యాల జిల్లా ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ కార్యాలయంలో జిల్లా సూపరింటెండెంట్ కార్యాలయంలో కల్లుగీత వృత్తిదారులకు టిఎఫ్‌టి లైసెన్సలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి దేశంలో ఎక్కడా లేని విధంగా అవినీతికి తావులేకుండా వెనుకబడిన తరగతులవారు ఆర్థికంగా అభివృద్ధి ధ్యేయంతో అనేక సంక్షేమ కార్యక్రమాలను చేపడుతున్నారన్నారు. తన పట్టుదలతో పాటు నంద్యాల జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ శాఖ సూపరింటెండెంట్, వారి సిబ్బంది పూర్తి సహకారముతో 20 మందికి టిఎఫ్‌టి లైసెన్సులు లబ్ధిదారులకు పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ సూపరింటెండెంట్ మాట్లాడుతూ లైసెన్స్ జారీ ముందు, వెనక కార్పొరేషన్ డైరెక్టర్ కల్పన కృషి, పట్టుదల అభినందనీయమని అన్నారు. లైసెన్స్ పొందిన వారు ఆమెకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ సిబ్బంది, ఈడిగ, గౌడ కుటుంబాలు పాల్గొన్నాయి.

సమస్యలను త్వరగా పరిష్కరించాలి

- సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్

ప్రజాశక్తి - ఆదోని

స్పందన సమస్యలను అర్జీదారు సంతృప్తి చెందే విధంగా పరిష్కరించాలని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్ ఆదోని డివిజన్ అధికారులను ఆదేశించారు. సోమవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్ స్పందనలో వ్యక్తిగత భూమికి సంబంధించిన పలువురు నుంచి అర్జీలు స్వీకరించారు. ఎమ్మిగనూరు రోడ్డులోని ఆంజనేయ స్వామి విగ్రహం వద్ద వికలాంగ ఆశ్రమాన్ని కూల్చేశారని, సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకొని న్యాయం చేయాలని వికలాంగుల సంఘం నాయకులు ఈరన్న, వెంకటేష్ కోరారు. అలాగే పలువురి సమస్యలను సావధానంగా విన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. డివిజన్‌లోని అధికారులందరూ స్పందనకు అధిక ప్రాధాన్యతనిచ్చి ప్రజల అర్జీలను పరిష్కరించాలని తెలిపారు. స్పందనలో వచ్చిన అర్జీలను సాధ్యమైనంత వరకు శనివారంలోపు పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఎలాంటి పరిస్థితుల్లో అర్జీలు బియాండ్ ఎస్-ఎల్ఎలోకి రాకూడదన్నారు. ప్రతి వారం స్పందనలో వచ్చిన అర్జీలను ఎన్ని పరిష్కరించారు, పెండింగ్ వంటి వివరాలను శనివారం సాయంత్రంలోపు నివేదిక ఉన్నతాధికారులకు పంపాలని తెలిపారు. డిఎల్‌పిఒ నూర్జహాన్, డిఎల్‌డిఒ రామలింగేశ్వర్ రెడ్డి, మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ అనుపమ, పరిపాలన అధికారి గోవిందు సింగ్, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్ వేణు సూర్య, డిప్యూటీ తహశీల్దార్ రమాదేవి, సీనియర్ సహాయకులు రామయ్య పాల్గొన్నారు.

గ్రంథాలయాలతో మేధోసంపత్తి పెంపు

- జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ సుభాష్ చంద్రబోస్

ప్రజాశక్తి - చిప్పగిరి

భూమి పూజ చేస్తున్న నాయకులు

గ్రంథాలయాలతో ప్రతి ఒక్కరిలో మేధోసంపత్తి పెంపొందుతుందని గ్రంథాలయ ఛైర్మన్ సుభాష్ చంద్రబోస్, వైసిపి ఆలూరు ఇన్‌ఛార్జి నారాయణ స్వామి తెలిపారు. సోమవారం చిప్పగిరి భోగేశ్వర దేవాలయం సమీపంలో వైసిపి మండల కన్వీనర్ గుమ్మనూరు నారాయణ, ఎంపిపి హేమలత భర్త, వైసిపి యువ నాయకులు జూటూరు మారయ్య, సర్పంచి గోవిందరాజులు, గ్రంథాలయ అధికారి అబ్దుల్ రసూల్ ఆధ్వర్యంలో రూ.20 లక్షలతో గ్రంథాలయ కార్యాలయానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. గ్రంథాలయం అనేది ఒక దేవాలయం లాంటిదని తెలిపారు. విద్యార్థులకు, చదువుకున్న ప్రతి ఒక్కరికీ గ్రంథాలయాల వల్ల కొత్త విషయాలు తెలుసుకోవడానికి, జ్ఞాన సంపద పెంచుకోవడానికి ఉపయోగకరంగా ఉంటాయన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి గ్రంథాలయాలకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి డిజిటల్‌గా మారుస్తూ నిధులను కేటాయిస్తున్నారని చెప్పారు. ఏరూరు, నంచర్ల, గుమ్మనూరు గ్రామాల్లో ఉప గ్రంథాలయాలు నిర్మించడానికి త్వరలోనే శ్రీకారం చుడతామన్నారు. అనంతరం నాయకులను ఘనంగా సన్మానించారు. ఎంపిటిసి ధర్మేంద్ర, సర్పంచులు నీలకంఠ, భీమా, కో కన్వీనర్ హనుమన్న, జిల్లా వాల్మీకి అధ్యక్షులు రామాంజిని, వైసిపి ఆలూరు కన్వీనర్ వీరేష్, వైసిపి నాయకులు శ్రీధర్, రాజన్న, షేకన్న, సతీష్, బాలకృష్ణ, తహశీల్దార్ లక్ష్మీనారాయణ, పంచాయతీ కార్యదర్శి నాగభూషణం, ఎస్ఐ మల్లికార్జున, ఉమాకాంత్ స్వామి పాల్గొన్నారు.

'క్యాన్సర్‌పై అవగాహన అవసరం'

ప్రజాశక్తి - ఆదోని

క్యాన్సర్ వ్యాధిపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాల్సిన అవసరముందని వైద్య నిపుణులు తెలిపారు. సోమవారం ఇండియన్ మెడికల్ అసోసియేషన్స్, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదోని ఆర్ట్స్ కళాశాల ఆవరణలో క్యాన్సర్ డే సందర్భంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. క్యాన్సర్ వ్యాధితో అనేక మంది మరణిస్తున్నారని వైద్య నిపుణులు ఆవేదన వ్యక్తం చేశారు. మహిళల్లో బ్రెస్ట్, గర్భాశయ క్యాన్సర్‌ను బహిర్గతం చేసేందుకు మొహమాటపడితే భవిష్యత్తులో ప్రాణాంతకంగా మారే అవకాశముందని తెలిపారు. క్యాన్సర్‌ను ప్రాథమిక దశలోనే గుర్తిస్తే చికిత్స ద్వారా అరికట్టవచ్చని చెప్పారు. అవగాహన కార్యక్రమాలు చేపట్టాల్సిన అవసరం ఉందని అభిప్రాయ పడ్డారు. ఆదిత్య నర్సింగ్ హోమ్ డాక్టర్ శ్రీనివాస్, షాసా నర్సింగ్ హోమ్ డాక్టర్ రేష్మ, ఐఎంఎ ప్రెసిడెంట్ ఉషారావు, కార్యదర్శి కిరణ్ కుమార్, కోశాధికారి శాంతి జ్యోతి, సెంట్రల్ కమిటీ మెంబర్ డాక్టర్ గోపీనాథ్, స్టేట్ కమిటీ మెంబర్ డాక్టర్లు కృష్ణమూర్తి, హరీష్, ఇసి మెంబర్లు సైఫుల్లా, వినయ్, మధుసూదన్, లయన్స్ క్లబ్ అధ్యక్షులు ధర్మారెడ్డి, ఛైర్మన్ జాన్, ఛైర్మన్ ప్రసాదరావు, ఎగ్జిక్యూటివ్ మెంబర్లు గోవిందరావు, ఓంప్రకాష్ పాల్గొన్నారు.

కార్యక్రమంలో మాట్లాడుతున్న

సమయపాలన పాటించని పశు వైద్య ఉద్యోగులు

- పశువులకు అందని వైద్య సేవలు - ఆందోళనలో పశువుల యజమానులు

ప్రజాశక్తి - ఆస్పరి

పశువుల ఆరోగ్య భద్రతకు భరోసా ఇవ్వాల్సిన పశువైద్య ఉద్యోగులు విధులకు సక్రమంగా హాజరు కావడం లేదు. ఉద్యోగులు గ్రామాలకు సరైన సమయంలో వెళ్లకపోవడంతో పశువుల యజమానులు ఇబ్బందులకు గురవుతున్నారు. ఆస్పరి మండలంలో ఆస్పరి పశువైద్య కేంద్రంలో పాటు చిన్నహోతూరు, కైరుప్పల గ్రామాల్లో వెటర్నరీ డిస్పెన్సరీలు ఉన్నాయి. కారుమంచి, నగరూరు, ములుగుందం, జోహరపురం గ్రామాల్లో ఉప కేంద్రాలు, మిగతా గ్రామాల్లో ఉన్న ఆర్‌బికెలలో పశువైద్య ఉద్యోగులు విధులు నిర్వహిస్తున్నారు.

వేళలు పాటించని ఉద్యోగులు

కారుమంచి గ్రామంలో సోమవారం పశువైద్యం ఉపకేంద్రంలో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు తెరుచుకున్నాయి. ఆ తర్వాత మూసివేశారు. ఇలాంటి పరిస్థితులు నిత్యం గ్రామాల్లో కనిపిస్తాయి. ఆస్పరి గ్రామానికి ఎడి స్థాయి అధికారి విధులు నిర్వహిస్తారు. ఈయన ఆస్పరితో పాటు హాలహర్వి మండలాలకు ఇన్‌ఛార్జిగా ఉన్నారు. పశువైద్య ఉద్యోగులు ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు కేంద్రాల్లో ఉండి సేవలు అందించాలి. చాలామంది ఉద్యోగులు సరైన వేళలకు వెళ్లడం లేదు. ఈ రెండు మండలాలకు ఇన్‌ఛార్జి కావడం వల్ల ఆస్పరి గ్రామంలో వైద్యాధికారి సేవలు అందవు. కైరుప్పల, చిన్నహోతూరు గ్రామాల్లో వెటర్నరీ డిస్పెన్సరీలకు డాక్టర్లు ఉండాల్సి ఉండగా రెండు పోస్టులు ఖాళీగా ఉన్నాయి. చాలా గ్రామాల్లో ఉన్న ఉప కేంద్రాల్లో కూడా సిబ్బంది కొరత వేధిస్తోంది.

విధులు క్రమంగా నిర్వర్తించాలి

- జి.రంగస్వామి, రైతు సంఘం మండల కార్యదర్శి, ఆస్పరి

పశు వైద్య కేంద్రంలో పని చేసే అధికారులు సక్రమంగా పనులు చేయాలి. గ్రామాల్లో డాక్టర్లు రావడం లేదని పశువుల యజమానులు మా దృష్టికి తీసుకొచ్చారు. ప్రస్తుతం పశువులు రోగాల బారిన పడుతున్నాయి. వైద్యశాలలు తెరచుకొని వైద్య సేవలు అందించాలి.

పూజలు నిర్వహిస్తున్న భక్తులు

ఉరుకుందలో కార్తీక శోభ

ప్రజాశక్తి - కౌతాళం

జిల్లాలో ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రాల్లో ఒకటైన శ్రీనరసింహ ఉరుకుంద ఈరన్న స్వామి పుణ్యక్షేత్రంలో కార్తీక మాస శోభ సంతరించుకుంది. సోమవారం స్వామివారి దర్శనం కోసం భక్తులు భారీ సంఖ్యలో బారులు తీరారు. ఈ క్షేత్రంలో శ్రావణ మాస ఉత్సవాలతో పాటు కార్తీక మాసంలో భక్తులు భారీ సంఖ్యలో తరలివస్తారు. ఆంధ్ర, కర్నాటక, తెలంగాణ రాష్ట్రాల నుంచి పుణ్యక్షేత్రానికి చేరుకుని స్వామివారికి పూజలు నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ కలుగకుండా దేవాలయ సహాయ కమిషనర్ వాణి పర్యవేక్షించారు.

నేడు దేవాలయం తలుపులు మూసివేత : శ్రీనరసింహ ఉరుకుంద ఈరన్న స్వామి దేవాలయం తలుపులు మంగళవారం మూసి వేస్తున్నట్లు దేవాలయ సహాయక కమిషనర్ వాణి తెలిపారు. మంగళవారం చంద్రగ్రహణం ఉంటుందని, భక్తులు ఈ విషయాన్ని గమనించాలని కోరారు. గ్రహణం అనంతరం దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన తర్వాత భక్తులకు దర్శనం కల్పిస్తామన్నారు.

పాండవగల్లు పెద్ద చెరువును

ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి

- సబ్ కలెక్టర్‌కు సిపిఎం వినతి

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

మండలంలోని పాండవగల్లు గ్రామంలో సర్వే నెంబర్ 135లో ఉన్న సుమారు 25 ఎకరాల ప్రభుత్వ పెద్ద చెరువును ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని సిపిఎం నాయకులు కోరారు. సోమవారం సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. నూతనంగా ఆదోనికి వచ్చిన సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పాండవగల్ మాజీ సర్పంచి, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు కె.వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి లింగన్న మాట్లాడారు. 1990 నుంచి విజయలక్ష్మి అనే మహిళ ఈ పెద్ద చెరువును ఆక్రమించి పొలం సాగు చేసుకుంటూ చెరువు కట్టను ధ్వంసం చేశారని తెలిపారు. కోర్టులో ఇది ప్రభుత్వ పెద్ద చెరువు అని తీర్పులు వచ్చినా రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం వల్ల చెరువును ప్రభుత్వం స్వాధీనం చేసుకోలేకపోతోందని విమర్శించారు. ప్రస్తుతం ఈ చెరువు కేసు హైకోర్టులో పెండింగ్‌లో ఉందని, కింది కోర్టుల తీర్పులను, రెవెన్యూ అధికారుల నివేదికను హైకోర్టుకు సమర్పించడంలో జాప్యం జరుగుతోందని తెలిపారు. గత 30 ఏళ్లుగా చెరువు సమస్యపై సిపిఎం పోరాడుతోందని చెప్పారు. పాండవగల్ సర్పంచి కె.ఉమాదేవి, సిపిఎం మండల నాయకులు రామాంజనేయులు, శాఖ కార్యదర్శులు కె.పాండురంగ, కె.గోవిందు, పార్టీ సభ్యులు చిన్న తాయన్న, భీమాంజనేయులు, హనుమంత రెడ్డి, కె.హనుమంత రెడ్డి, డివైఎఫ్ఐ మండల నాయకులు రామాంజనేయులు, రైతు సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు శేఖర్, అయ్యప్ప, గ్రామస్తులు సోమయ్య, దేవయ్య, వై.హుస్సేని, కె.హుస్సేని, తిక్కయ్య, రంజాన్ పాల్గొన్నారు.

సబ్ కలెక్టతో మాట్లాడుతున్న సిపిఎం నాయకులు

భళా భళా వృషభరాజమా..!

- 7 గంటల్లో 12 ఎకరాల్లో వేరుశనగ విత్తనం

ప్రజాశక్తి - దేవనకొండ

ఒక జత ఎద్దులు సాధారణంగా రెండెకరాలు లేదా మూడెకరాల్లో వేరుశనగ విత్తనం వేస్తాయి. దేవనకొండకు చెందిన ఒక జత ఎద్దులు కరిడికొండ గ్రామ సమీపంలో 7 గంటల్లో 12 ఎకరాల విస్తీర్ణంలో వేరుశనగ విత్తనం వేసి భళా అనిపించాయి. దేవనకొండ గ్రామానికి చెందిన బోయ గడ్డ హరికృష్ణ ఎద్దులు గ్రామానికి చెందిన హోటల్ దస్తగిరిప్ప పొలంలో ఉదయం 5.30 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు 12 ఎకరాల్లో వేరుశనగ విత్తనం వేశాయి. బోయ గడ్డ హరికృష్ణ చిన్నప్పటి నుంచి మేలైన వృషభాలను పెంచుకుంటూ వ్యవసాయంలో దూసుకుపోతున్నారు. ఈ దృశ్యాలను చూసేందుకు చుట్టుపక్కల గ్రామాల రైతులు తండోపతండాలుగా తరలివచ్చారు.

సిపిఎస్‌ను రద్దు చేయాలి

- యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జయరాజు

ప్రజాశక్తి - ఆదోని

ముఖ్యమంత్రి అధికారంలోకి రాకముందు ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీ మేరకు సిపిఎస్‌ను రద్దు చేయాలని యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జయరాజు డిమాండ్ చేశారు. సోమవారం ఆదోనిలో నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. సిపిఎస్ రద్దుపై హామీ ఇవ్వని రాష్ట్రాలు సైతం సిపిఎస్‌ను రద్దు చేస్తూ పాత పెన్షన్ వైపు అడుగులు వేస్తున్నాయని తెలిపారు. ముఖ్యమంత్రి మాత్రం హామీ ఇచ్చి కూడా సిపిఎస్‌ను రద్దు చేయకపోవడం దుర్మార్గమన్నారు. యుటిఎఫ్ జిల్లా కార్యదర్శులు టి.గాదిలింగప్ప, దేవపాల్ మాట్లాడుతూ... ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే సిపిఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరారు. సిపిఎస్ రద్దుపై ప్రభుత్వం స్పందించకపోతే ఈనెల 10 నుంచి 20 వరకు ప్రతి సిపిఎస్ ఉద్యోగ, ఉపాధ్యాయుని ఇంటి వద్దకు వెళ్లి కరపత్రాన్ని అందజేస్తామని తెలిపారు. ఈనెల 20 నుంచి 30 వరకు మినీ పాదయాత్రలో భాగంగా 10కె రన్ నిర్వహిస్తామన్నారు. డిసెంబర్ 1 నుంచి 30 వరకు జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో సదస్సులు, సమావేశాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. జనవరి తర్వాత రాష్ట్రవ్యాప్తంగా ఉద్యోగ, ఉపాధ్యాయులను కూడగట్టి సిపిఎస్‌పై పోరగర్జన నిర్వహిస్తామని చెప్పారు. జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు శ్రీనివాసులు, మండల, అర్బన్ నాయకులు సునీల్ రాజ్ కుమార్, గిరిబాబు, సుధాకర్, రంగన్న, బాబు, రాముడు, యుటిఎఫ్ సీనియర్ నాయకులు కృష్ణమూర్తి, నర్సయ్యగౌడ్, మల్లయ్య, పెద్దయ్య, బసప్ప, జంబులింగయ్య, ఆదెప్ప, షేకన్న, జనార్ధన్, మల్లికార్జున పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న జయరాజు

వలస కార్మికుల పిల్లలకు విద్యావకాశం

- ప్రధానోపాధ్యాయులు జమ్మన్న

ప్రజాశక్తి-ఆలూరు

జిల్లాలోని పశ్చిమ ప్రాంతమైన ఆదోని డివిజన్ పరిధిలోని వలస కార్మికుల పిల్లలకు విద్యా, వసతి అవకాశం కల్పిస్తున్నట్లు ఆలూరు గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు జమ్మన్న తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడారు. తల్లిదండ్రులు వలసలు వెళ్తూ పిల్లలను కూడా వెంట తీసుకెళ్లి చదువుకు దూరం చేస్తున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో కలెక్టర్, గిరిజన సంక్షేమ శాఖ అధికారుల ఆదేశాల మేరకు ఆదోని డివిజన్ పరిధిలోని వలస కార్మికుల పిల్లలు 3 నుంచి 10వ తరగతి వరకు చదువుకొనే విద్యార్థులకు ఆలూరులోని హత్తిబెళగల్ రోడ్ మార్గంలో గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలలో అవకాశం కల్పిస్తున్నట్లు చెప్పారు.

గ్రామీణ స్వచ్ఛ సంకల్ప పారిశుధ్య కార్మికులకు

సంకల్ప కార్పొరేషన్ ద్వారా వేతనాలివ్వాలి

- తహశీల్దార్, ఎంపిడిఒకు సిఐటియు వినతి

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

గ్రామీణ స్వచ్ఛ సంకల్ప పారిశుధ్య కార్మికులకు సంకల్ప కార్పొరేషన్ ద్వారా వేతనాలివ్వాలని సిఐటియు నాయకులు సిఐటియు మండల కార్యదర్శి బి.రాముడు కోరారు. సోమవారం స్పందనలో తహశీల్దార్, ఎంపిడిఒలకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో 2018 నుంచి పారిశుధ్య కార్మికులుగా అతి తక్కువ వేతనం (నెలకు రూ.6 వేలు)తో పని చేస్తున్న కార్మికులకు వేతనాల పంపిణీ బాధ్యతను సర్పంచులకు కేటాయించడం సరైంది కాదని తెలిపారు. కొన్ని సంవత్సరాలుగా పనిచేస్తున్న స్వచ్ఛ సంకల్ప కార్మికులకు 8 నెలల నుంచి 12 నెలల బకాయిలు ఉండడం శోచనీయమన్నారు. బకాయిలను వెంటనే చెల్లించాలని, వేతనాల బాధ్యత ప్రభుత్వమే కొనసాగించాలని డిమాండ్ చేశారు. కనీస వేతనం రూ.15 వేలు చెల్లించాలని, పిఎఫ్, ఇఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని కోరారు. రాజన్న, జయరాజు, సాయన్న, ఆనంద్, రాజేష్, దేవాదానం, నరసింహులు, నల్లన్న పాల్గొన్నారు.

ఘనంగా కార్తీక దీపోత్సవం

ప్రజాశక్తి - హోళగుంద

కార్తీక మాసం రెండో సోమవారం సందర్భంగా స్థానిక శ్రీసిద్దేశ్వర ఆవరణలో భక్తులు 25 వేల దీపాలను వెలిగించారు. ఈ సందర్భంగా పీఠాధిపతి శంబులింగ శివచార్య, ఆలయ ధర్మకర్త రాజా పంపన గౌడ్ మాట్లాడారు. కార్తీక మాసంలో దీపాలను వెలిగించడం వల్ల ప్రతి కుటుంబంలో మంచి జరుగుతుందని తెలిపారు. భక్తులు స్వచ్ఛందంగా దీపాలను వెలిగించారు. వచ్చిన భక్తులకు సిద్దేశ్వర దేవాలయంలో ఉచిత అన్నదానం ఏర్పాటు చేశారు.

రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

- కెవిపిఎస్ ఆధ్వర్యంలో కరపత్రాల విడుదల

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

ఈనెల 28, 29న కర్నూలు నగరంలో జరిగే కెవిపిఎస్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కెవిపిఎస్ జిల్లా సహాయక కార్యదర్శి బి.తిక్కప్ప కోరారు. సోమవారం మండలంలోని పెద్దహరివాణం గ్రామంలో కెవిపిఎస్ కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల దళితులు భూమి లేక, భుక్తి లేక, ప్రశ్నించే యుక్తి లేక, ఎదిరించే శక్తి లేక, ఆకలి బాధలను భరించ లేక పనుల కోసం సుదూర ప్రాంతాలకు వలసలు వెళ్తున్నారని తెలిపారు. దళితులకు ఉన్న ఊరిలోనే రెండెకరాల సాగు భూమిని ఇవ్వాలని కోరారు. ప్రతిఒక్కరూ హాజరయి రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని తెలిపారు. డప్పు కళాకారుల సంఘం మండల అధ్యక్షులు లక్ష్మన్న, శేఖర్, నాగరాజు ఉన్నారు.

ఎస్సీ, బీసీ బాలికల హాస్టళ్లకు సొంత భవనాలు కేటాయించాలి

- సబ్ కలెక్టర్‌కు ఎస్ఎఫ్ఐ వినతి

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

పట్టణంలో ఉన్న ఎస్సీ, బీసీ బాలికల హాస్టళ్లకు సొంత భవనాలను కేటాయించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు అజిత్ కోరారు. పట్టణంలో ఉన్న ఎస్సీ, బీసీ సాంఘిక సంక్షేమ బాలికల హాస్టళ్ల సమస్యలను సోమవారం ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్‌కు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పట్టణంలో ఎస్సీ, బీసీ బాలికల హాస్టల్‌లో విద్యార్థినులకు సరైన గదులు, వసతులు లేక ఇబ్బందులకు గురవ ఇరుకుగా ఉండడం వల్ల విద్యార్థినులకు సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందన్నారు. సొంత భవనాలను కేటాయించి విద్యార్థినుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

పెరిగిన పత్తి ధర

ప్రజాశక్తి - ఆదోనిరూరల్

వ్యవసాయ మార్కెట్ యార్డులో సోమవారం పత్తి ధర క్వింటా రూ.9,388 పలికింది. పత్తి ధర రూ.346 పెరగడంతో రైతులు సంతోషం వ్యక్తం చేశారు. ప్రస్తుతం మార్కెట్‌లో క్వింటా పత్తి కనిష్ట ధర రూ.5,728, మధ్య ధర రూ.8,510, గరిష్ట ధర రూ.9,388 వరకు పలికినట్లు మార్కెట్ అధికారులు తెలిపారు. సోమవారం మార్కెట్‌కు 1303 (5003 క్వింటాళ్లు) లాట్ల పత్తి వచ్చినట్లు చెప్పారు.

నాడు-నేడుతో కళాశాలకు మహర్దశ

- వైసిపి సీనియర్ నాయకులు జగన్‌మోహన్‌రెడ్డి

ప్రజాశక్తి - నందవరం

నాడు-నేడు పథకంతో కళాశాలకు మహర్దశ వచ్చిందని వైసిపి నియోజకవర్గ సీనియర్ నాయకులు ఎర్రకోట జగన్‌మోహన్‌రెడ్డి తెలిపారు. సోమవారం మండలంలోని నాగలదిన్నె ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నాడు- నేడు కింద రూ.45 లక్షలతో మరమ్మతుల పనులకు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో విద్యకు పెద్దపీట వేశారని తెలిపారు. బీసీ సెల్ అధ్యక్షులు ముగతి విరుపాక్షి రెడ్డి, మున్సిపల్ వైస్ ఛైర్మన్ డి.నజీర్ అహ్మద్, రాష్ట్ర వక్ఫ్ బోర్డు డైరెక్టర్ అతావుల్లా పాల్గొన్నారు.

నందవరంలో భూమి పూజ చేస్తున్న జగన్‌మోహన్‌రెడ్డి

మహిళ సర్పంచికి గౌరవం దక్కేనా..?

నాడు-నేడు కింద పనులకు భూమి పూజ చేయడానికి జగన్‌మోహన్ రెడ్డి వచ్చారు. నాగలాదిన్నె సర్పంచి లక్ష్మీ మహిళ కావడంతో ఆమెను కార్యక్రమానికి పిలవలేదని తెలిసింది. మహిళలకు పెద్దపీట వేస్తామని ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి చెబుతున్నా, నాగలాదిన్నె గ్రామంలో కొంతమంది వైసిపి నాయకులు సర్పంచి మహిళ కావడంతోనే పట్టించుకోవడం లేదని గ్రామస్తులు పేర్కొంటున్నారు. గ్రామంలో ఏ కార్యక్రమం జరిగినా ఆమె భర్త, కొంతమంది వైసిపి నాయకులు ముందుండి నడిపిస్తున్నారు. ఆమె సర్పంచిగా ఉన్నట్లా..? లేనట్లా..? అని అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఏ కార్యక్రమానికైనా ఆమె భర్త హాజరై సర్పంచి ఆయనే అన్నట్లుగా అధికారులు తీరు తయారయింది. ఆమె మహిళ కావడంతో కేవలం సంతకాలకే పరిమితం చేశారని, ప్రజల సమస్యలను తెలుసుకునేందుకు ఒక్కసారి కూడా బయటకు రాలేదని గ్రామస్తులు పేర్కొంటున్నారు. ఇదే విషయంపై కళాశాల ప్రిన్సిపల్ ధనుంజయను ఫోన్‌లో వివరణ కోరగా... ఆమె భర్త సర్పంచి అని ఒక్కసారి, సర్పంచికి జ్వరం వచ్చిందని మరోసారి సమాధానం ఇచ్చారు. అధికారులు, వైసిపి నాయకులు మహిళ సర్పంచిగా ఉందని గుర్తించి గౌరవం ఇస్తారా..? లేక ఆమె భర్తతోనే ప్రభుత్వ కార్యక్రమాలు కొనసాగిస్తారా.. వేచి చూడాలి.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

గోనెగండ్ల : రాష్ట్రంలో రైతు సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని వైసిపి నియోజకవర్గ సీనియర్ నాయకులు ఎర్రకోట జగన్‌మోహన్ రెడ్డి తెలిపారు. మండలంలోని గంజహళ్లి గ్రామంలో రబీ సీజన్‌కు సంబంధించి రైతులకు సబ్సిడీ వేరుశనగ విత్తనాలను ఎఒ రాజా కిషోర్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మార్కెట్‌లో క్వింటా పూర్తి ధర రూ.8580 కాగా సబ్సిడీ రూ.3430 పోగా రైతు కేవలం రూ.5148 చెల్లిస్తే సరిపోతుందని తెలిపారు. మండలానికి ఇప్పటికే 90 క్వింటాళ్ల వేరుశనగ వచ్చినట్లు చెప్పారు. రైతుల డిమాండ్ మేరకు అధికారులు అదనంగా 100 క్వింటాళ్లు కోరుతున్నారని, ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి సహకారంతో జిల్లా వ్యవసాయ అధికారుల ద్వారా విత్తనాల మంజూరుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. వైసిపి నాయకులు గంజిహళ్లి తిరుమల్‌రెడ్డి, మహేశ్వర రెడ్డి, యూత్ నాయకులు బందే నవాజ్, మార్కెట్ యార్డు వైస్ ఛైర్మన్ మన్సూర్, సర్పంచి తోలు రాముడు పాల్గొన్నారు.

దేశ తొలి సామాజిక ఉద్యమకారులు పూలే దంపతులు

- ఘనంగా పూలే దంపతుల విగ్రహావిష్కరణ

ప్రజాశక్తి - గోనెగండ్ల

దేశ తొలితరం సామాజిక ఉద్యమకారులు జ్యోతిబా పూలే, ఆయన సతీమణి సావిత్రిబాయి పూలే అని బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి నక్కలమిట్ట శ్రీనివాసులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ మహిళా ఐక్యవేదిక వ్యవస్థాపకులు పట్నం రాజేశ్వరి, విద్యార్థి సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు వి.భరత్ కుమార్ ఆచారి తెలిపారు. సోమవారం గోనెగండ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థి సమాఖ్య జిల్లా ఉపాధ్యక్షులు మహబూబ్ బాషా ఆధ్వర్యంలో పూలే, ఆయన సతీమణి సావిత్రిబాయి పూలే విగ్రహాల ఆవిష్కరణ చేపట్టారు. సర్పంచి హైమావతి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగభూషణం, ఎపి మోడల్ పాఠశాల ప్రిన్సిపల్ షాహినా పర్వీన్, వైసిపి నాయకులు మురళీ నాయుడు, విద్యార్థి సంఘం నాయకులు శేఖర్ నాయుడు, మద్దిలేటి, ఇస్మాయిల్ పాల్గొన్నారు.

పూలే దంపతుల విగ్రహాలను ఆవిష్కరిస్తున్న నాయకులు

వేరుశనగ పంటను ఆర్‌బికెలో కొనుగోలు చేయాలి

- రైతుసంఘం జిల్లా అధ్యక్షులు వెంకటేశులు

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

రైతులు పండించిన వేరుశనగ పంటను ఆయా గ్రామాల్లోని ఆర్‌బికెలో కొనుగోలు చేయాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కె.వెంకటేశులు డిమాండ్ చేశారు. సోమవారం మార్కెట్ యార్డును పరిశీలించి రైతులతో మాట్లాడారు. ఈ ఏడాది ఏ ఆర్‌బికెలోనూ వేరుశనగ పంటను మద్దతు ధరకు కొనుగోలు చేయలేదని తెలిపారు. మార్కెట్ సౌకర్యాల్లేక అనంతపురం జిల్లా గుంతకల్లు నుంచి ఆదోని వ్యవసాయ మార్కెట్‌కు వేరుశనగ కాయలు తీసుకొచ్చి అమ్ముకోవాల్సిన పరిస్థితి రైతులు ఏర్పడిందని చెప్పారు. అది కూడా ఇక్కడ వ్యాపారులు చెప్పిన ధరకే అమ్ముకోవాల్సిన పరిస్థితి ఉందని తెలిపారు. నేటి వరకు మార్క్ ఫెడ్, ఆయిల్ ఫెడ్ ద్వారా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయలేదన్నారు. వేరుశనగను మద్దతు ధరకు కొనుగోలు చేయకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులు జీవితాలతో చెలగాటమాడుతున్నాయని విమర్శించారు. క్వింటా రూ.7 వేల వరకు వేరుశనగను కొనుగోలు చేయాలని కోరారు. కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధరకు కొనుగోలు చేయాలని, అధిక వర్షాల వల్ల దెబ్బతిన్న పంటలకు ఎకరాకు రూ.30 వేల ప్రకారం పరిహారం ఇవ్వాలని రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రైతు సంఘం మండల కార్యదర్శి అయ్యప్ప, రైతుసంఘం మండల అధ్యక్షులు శేఖర్, నాయకులు చంద్రయ్య, హనుమంతు రెడ్డి, ఏలియా పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వెంకటేశులు

ఎకరాకు రూ.50 వేల నష్టపరిహారం ఇవ్వాలి

- రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మల్లయ్య

ప్రజాశక్తి - కౌతాళం

పత్తి పంట సాగు చేస్తున్న రైతులకు ఎకరాకు రూ.50 వేల నష్టపరిహారం ఇవ్వాలని రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మల్లయ్య డిమాండ్ చేశారు. సోమవారం స్పందనలో డిప్యూటీ తహశీల్దార్ రామేశ్వర్ రెడ్డి, ఎఒ శేషాద్రికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మండలంలోని చాలా గ్రామాల్లో అఖీరా, ఆశా, తడాఖా వంటి నాసిరకం పత్తి విత్తనాలు కొనుగోలు చేసి రైతులు మోసపోయారని తెలిపారు. మండలంలోని బదినేహాలు, ఉప్పరహాలు, కుంటనాహాలు, కౌతాళం, ఎరిగేరి తదితర గ్రామాల్లో రైతులు సాగు చేసినట్లు చెప్పారు. నాసిరకం విత్తనాలు విక్రయించిన వారిపై చర్యలు తీసుకొని రైతులకు న్యాయం చేయాలని కోరారు. రైతుసంఘం మండల నాయకులు ఈరన్న, రామాంజనేయులు, వీరేష్, సత్యప్ప, ఆంజనేయులు పాల్గొన్నారు.

తుంగభద్ర తీరం దీప కాంతుల మయం

ప్రజాశక్తి - మంత్రాలయం

పూజలు నిర్వహిస్తున్న పీఠాధిపతులు

ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన శ్రీరాఘవేంద్ర స్వామి మఠం వెనుక ప్రవహిస్తున్న తుంగభద్ర నది పుణ్యాహారతి సందర్భంగా నదీతీరం దీపకాంతుల మయంగా మారింది. ఆదివారం శ్రీమఠం పీఠాధిపతులు శ్రీసుభుదేంద్రతీర్థులు ఆధ్వర్యంలో తుంగభద్ర నదీతీరంలో ప్రత్యేక వేదికపై కార్తీక మాసం సందర్భంగా ఉత్సవ మూర్తి ప్రహ్లాదరాయులకు విశేష పూజలు నిర్వహించారు. అంతకుముందు ఉత్సవ మూర్తి ప్రహ్లాదరాయులకు తుంగభద్ర నదిలో తెప్పోత్సవం నిర్వహించారు. అనంతరం దీప ప్రజ్వలనతో కార్తీక దీపోత్సవం నిర్వహించారు. భజన మండలి సభ్యులు సాంప్రదాయ పద్ధతిలో భక్తి గీతాలు ఆలపిస్తూ శ్రీమఠం నుంచి నదీతీరం వరకు ఊరేగింపుగా వచ్చారు. కన్నడ గాయకులు అనంత కులకర్ణి పాడిన భక్తి పాటలు వీనులవిందు కలిగించాయి. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలూ చోటు చేసుకోకుండా సిఐ భాస్కర్, ఎస్ఐ వేణుగోపాల్ రాజు భద్రత కల్పించారు. ఎఎఒ మాధవశెట్టి, మేనేజర్ ఎస్‌కె.శ్రీనివాసరావు, ఆధ్యాత్మిక అభివృద్ధి అధికారి శ్రీపతి ఆచార్, అసిస్టెంట్ మేనేజర్ ఐపి.నరసింహమూర్తి పాల్గొన్నారు.

వాల్మీకి విగ్రహ ప్రతిష్టాపనకు విరాళం

ప్రజాశక్తి - చిప్పగిరి

విరాళం అందజేస్తున్న గుమ్మనూరు నారాయణ

దేవనకొండ మండలం తెర్నేకల్ గ్రామంలో శ్రీవాల్మీకి మహర్షి విగ్రహ ప్రతిష్టాపనకు వైసిపి మండల కన్వీనర్ గుమ్మనూరు నారాయణ రూ.20 వేలు విరాళంగా అందజేశారు. తమ గ్రామంలో వాల్మీకి మహర్షి నూతన విగ్రహం ప్రతిష్టాపన చేస్తున్నామని, ఆర్థిక సహాయం అందజేయాలని తెర్నేకల్ గ్రామానికి చెందిన పెద్దలు మాజీ సర్పంచి రాజన్న, మాజీ ఉప సర్పంచి సత్యరాజు, మనోహర్, బెల్లందొడ్డి రాజు, పుల్లాపురం కృష్ణమూర్తిలు సోమవారం వైసిపి కన్వీనర్ నారాయణ స్వగ్రామానికి వెళ్లి కోరారు. వెంటనే స్పందించి రూ.20 వేలు విరాళంగా అందజేశారు. గుమ్మనూరు నారాయణ మాట్లాడుతూ... వాల్మీకి మహర్షి ప్రతి ఒక్కరికీ మార్గ నిర్దేశం చేసిన మహనీయుడు అని, వాల్మీకి మహర్షిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు. విరాళం అందించినందుకు గ్రామ పెద్దలు నారాయణకు కృతజ్ఞతలు తెలియజేశారు.

ఫిర్యాదిదారుల నుండి వినతులు స్వీకరిస్తున్న

హక్కుల కోసం ఐక్య ఉద్యమాలు

- అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుబ్బరావమ్మ
- అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా మొదటి మహాసభ

అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్ యూనియన్ మహాసభలో మాట్లాడుతున్న రాష్ట్ర కార్యదర్శి సుబ్బరావమ్మ

ప్రజాశక్తి - నంద్యాల

అంగన్‌వాడీ వర్కర్లు హక్కుల సాధన కోసం ఐక్యంగా ఉద్యమించాలని అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుబ్బరావమ్మ పిలుపునిచ్చారు. అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నంద్యాల జిల్లా మొట్టమొదటి మహాసభ పట్టణంలోని నరసింహయ్య భవనంలో వెంకటలక్ష్మి అధ్యక్షతన సోమవారం జరిగింది. ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుబ్బరావమ్మ హాజరై మాట్లాడారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఐసిడిఎస్‌కు నిధులు తగ్గిస్తూ, వర్కర్లకు పని భారాన్ని పెంచుతున్నాయని అన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీ వర్కర్స్‌కు 2017 నుండి నేటికీ టిఎ బిల్లులు రాలేదని తెలిపారు. అలాగే కూరగాయల బిల్లులు, సరుకుల రవాణా బిల్లులు పెంచాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అంగన్వాడీ వర్కర్స్‌కు పూర్తిస్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీ వర్కర్స్‌పై రాజకీయ వేధింపులు తగ్గించాలన్నారు. అంగన్వాడీ వర్కర్లపై పెరిగిన పని భారానికి అనుగుణంగా వేతనాలు పెంచి ఇవ్వాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ, గర్భిణులకు, బాలింతలకు, చిన్నపిల్లలకు నిరంతరం సేవలు చేస్తున్న అంగన్వాడీ వర్కర్స్ సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని అన్నారు. సూపర్వైజర్ పోస్టులకు టెస్టులు పెట్టి రోస్టరు సీనియార్టీ లిస్టు కీ విడుదల చేయకుండా అంగన్వాడీ వర్కర్స్‌ను మోసం చేసి ఉద్యోగాలు నిలుపుదల చేసిందన్నారు. దీనికి ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు. తాత్కాలికంగా సూపర్వైజర్లను రద్దు చేసి సీనియార్టీ అంగన్వాడీ వర్కర్స్‌తో పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షుడు యేసురత్నం, జిల్లా కార్యదర్శి శోభారాణి కోశాధికారి నిర్మలమ్మ, జిల్లా నాయకురాళ్లు నాగరాణి, మంజుల, శివలక్ష్మి, నాగలక్ష్మి, రాజ్యలక్ష్మి తదితర నాయకులు మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు పాల్గొన్నారు.

మహాసభ కు హాజరైన అంగన్వాడీ వర్కర్లు

స్పందన సమస్యలను సత్వరమే పరిష్కరించండి

- అధికారులకు జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ సామూన్ ఆదేశం

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

స్పందన సమస్యలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని సామూన్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని వైఎస్సార్ సెంటినరీ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమం నిర్వహించారు. బాధితుల నుంచి జిల్లా కలెక్టర్‌తో పాటు జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య, ఇతర జిల్లాధికారులు వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వినతుల పరిష్కారానికి సంబంధించి బియాండ్ ఎస్ఎల్ఎలో అధికంగా ఉంటున్నాయని, వీటిపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. సరైన సమాధానం ఇవ్వకపోవడం వల్లే సమస్యలు మళ్లీమళ్లీ పునరావృతమై రీఓపెన్ అవుతున్నాయని చెప్పారు. పెండింగ్ అర్జీల పరిష్కారంపై ప్రతిరోజు సంబంధిత అధికారులతో ఫాలో అప్ చేయాలని కంట్రోల్ రూమ్ సిబ్బందిని ఆదేశించారు. అర్జీలు ఎట్టిపరిస్థితిలో రీఓపన్ కాకూడదన్నారు. ఫిర్యాదుదారులు సంతృప్తి చెందే స్థాయిలో ఖచ్చితమైన పరిష్కారం చూపాలన్నారు.

స్పందన ఫిర్యాదులను పరిష్కరించాలి : ఎస్‌పి

స్పందన కార్యక్రమానికి ఫిర్యాదు దారుల నుండి వచ్చిన సమస్యలను వెనువెంటనే పరిష్కరించాలని జిల్లా ఎస్పీ కే రఘువీర్ రెడ్డి పోలీస్ అధికారులను ఆదేశించారు. నంద్యాలలోని జిల్లా పోలీస్ కార్యాలయంలో స్పందన కార్యక్రమం నిర్వహించిన ఫిర్యాదిదారుల నుంచి ఎస్‌పి వినతులను స్వీకరించారు. ఎస్‌పి వెంటనే సంబంధిత అధికారులతో స్వయంగా ఫోన్‌లో మాట్లాడి చట్టపరిధిలో సత్వరమే పరిష్కరించాలని లేదంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో నంద్యాల టౌన్ డిఎస్పి మహేశ్వర్ రెడ్డి, ఫ్యామిలీ కౌన్సిలింగ్ సెంటర్ ఎస్సై కల్పన తదితరులు పాల్గొన్నారు.

రాయలసీమలో టిటిడి

కళ్యాణ మండపాల ఏర్పాటుకు కృషి

- టిటిడి చైర్మన్ వైవి సుబ్బారెడ్డి
- యాగంటిలో టిటిడి కళ్యాణ మండపానికి భూమి పూజ

యాగంటి దేవస్థానంలో టిటిడి కళ్యాణ మండపానికి భూమి పూజ చేస్తున్న టిటిడి చైర్మన్ వై సుబ్బారెడ్డి, పాలకమండలి సభ్యులు కాటసాని రాంభూపాల్ రెడ్డి, రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి

ప్రజాశక్తి - బనగానపల్లె

రాయలసీమలో తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో కళ్యాణ మండపాలను నిర్మించేందుకు కృషి చేస్తున్నామని టిటిడి చైర్మన్ వైవి.సుబ్బారెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండలంలోని ప్రముఖ శైవక్షేత్రం యాగంటి ఉమామహేశ్వర స్వామి దేవస్థానంలో రూ.3 కోట్లతో టిటిడి కళ్యాణ మండపం నిర్మాణానికి టిటిడి చైర్మన్ వైవి సుబ్బారెడ్డి, రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి, టిటిడి పాలక మండలి సభ్యులు, పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి, నంద్యాల ఎంపీ పోచ బ్రహ్మానందరెడ్డి, బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డిలు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వైవి సుబ్బారెడ్డి మాట్లాడుతూ శ్రీవాణి ట్రస్ట్ ద్వారా రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లోని పురాతన ఆలయాలను పునర్నిర్మిస్తున్నామని చెప్పారు. కాటసాని రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల నుండి యాగంటిలో కళ్యాణ మండపం నిర్మాణానికి రూ.3 కోట్లు మంజూరు చేసిన చైర్మన్ వైవి సుబ్బారెడ్డికి, పాలకమండలి సభ్యులకు, అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కర్నూలు ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్, కర్నూలు నగరపాలక సంస్థ మేయర్ బివై రామయ్య, టిటిడి ఇఒ ధర్మారెడ్డి, జెఇఒ సదా భార్గవి, ఎస్‌విబిసి సిఇఒ షణ్ముఖ కుమార్, ఎస్ఇ జగదీశ్వర్ రెడ్డి, విజిఒ మనోహర్, శ్వేత డైరెక్టర్ ప్రశాంతి, పాణ్యం ఎమ్మెల్యే సతీమణి కాటసాని ఉమామహేశ్వరమ్మ, యువ నాయకులు శివ నరసింహారెడ్డి, యాగంటి దేవస్థానం చైర్మన్ తోట బుచ్చిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, మాజీ చైర్మన్ దోనపాటి యాగంటి రెడ్డి, ఉమామహేశ్వర నిత్య అన్నదాన సంస్థ కార్యదర్శి మల్కిరెడ్డి దస్తగిరి రెడ్డి, ఆర్కియాలజీ శ్రీనివాసులు, యాగంటి దేవస్థానం పాలకమండలి సభ్యులు జోలాపురం తిరుపాల్, బింగిమళ్ళ హనుమాన్ శెట్టి, యామా చిన్న పుల్లారెడ్డి, రామసుబ్బారెడ్డి, వైసిపి నాయకులు బండి బ్రహ్మానంద రెడ్డి, పాతపాడు వెంకటేశ్వర రెడ్డి, మీరాపురం మనోహర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

రైతు పి.చంద్రుడు(ఫైల్)

ప్రజాశక్తి - కొత్తపల్లి

అప్పుల బాధ తాళలేక రైతు పురుగు మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన కొత్తపల్లి మండలం దుద్యాల గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. కొత్తపల్లి మండలం దుద్యాల గ్రామానికి చెందిన రైతు పాతకోట చంద్రుడు (67) తనకున్న 8 ఎకరాల సొంత పొలం సాగు చేసుకుంటూ జీవిస్తున్నాడు. గత నాలుగు సంవత్సరాల నుంచి సాగు చేసిన పత్తి, మొక్క జొన్న పంటలు సరైన దిగుబడి రాక తీవ్రంగా నష్టపోయాడు. పంటల సాగు కోసం చేసిన అప్పులు రూ. 12 లక్షల వరకు చేరుకున్నాయి. అప్పులు ఎలా తీర్చాలోనని మనోవేధనకు గురై సోమవారం పొలం దగ్గరకు వెళ్లి క్రిమిసంహారక మందు తాగి అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయాడు. సాయంత్రం అయినా చంద్రుడు ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఆయన సెల్‌కు ఫోన్ చేశారు. ఫోన్ ఎత్తకపోవడంతో అనుమానం వచ్చిన కుటుంబ సభ్యులు హుటాహుటిన పొలం వద్దకు వెళ్లాడు. పొలంలో పడిపోయిన చంద్రుడును వెంటనే ఆత్మకూర్ ప్రభుత్వ వైద్యశాలకు తీసుకెళ్లారు. వైద్యులు చికిత్స అందిస్తుండగానే మృతి చెందాడు. రైతుకు భార్య, ముగ్గురు కుమారులు, కుమార్తె ఉన్నారు. మృతుడి కుమారుడు రమేష్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

ఇళ్ల స్థలాలను కాపాడండి..

- హైవే పేరుతో తహశీల్దార్ లాక్కోవాలని చూస్తున్నారు..
- సిపిఎం రాష్ట్ర మాజీ కార్యదర్శి పి.మధుకు బాధితులు వినతి

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

బండి ఆత్మకూరులో నేషనల్ హైవే పేరుతో ఎన్నో ఏళ్లుగా నివాసం ఉంటున్న తమ ఇళ్ల స్థలాలను లాక్కుంటున్నారని, స్థలాల పరిరక్షణకు తమకు అండగా నిలవాలని బాధిత ప్రజలు సిపిఎం రాష్ట్ర మాజీ కార్యదర్శి పి.మధును కోరారు. సోమవారం నంద్యాల పట్టణంలోని ఎన్జీవో కాలనీలో ఉన్న టి.నరసింహయ్య భవన్ సిపిఎం కార్యాలయంలో బాధితులు పి.మధును కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బాధితులు తమ గోడును వెలిబుచ్చారు. కల్వకుర్తి నుండి నంద్యాల హైవే రోడ్డుకు 488 సర్వే నెంబర్‌లో రోడ్డు విస్తరణకు భూమి సేకరించాలని గజిట్‌లో ప్రభుత్వం పొందుపరిచిందని, ఆ మేరకు పత్రికల్లో కూడా ప్రచురితం చేశారని తెలిపారు. అయితే స్థానిక తహశీల్దార్ అధికార పార్టీ నాయకుడి స్థలాన్ని కాపాడడం కోసం గజెట్లో పొందుపరిచిన సర్వే నెంబరు కాకుండా పేదలమైన తాము నివాసం ఉంటున్న ఇళ్ల స్థలాల్లో రోడ్డు విస్తరణకు సర్వే చేసి మార్కింగ్ చేస్తున్నారని వివరించారు. జిల్లా జాయింట్ కలెక్టర్ దృష్టికి సమస్యను తీసుకెళ్లినా పరిష్కారం కాలేదని పేర్కొన్నారు. తమ భూములు, ఇళ్ల స్థలాలు కాపాడాలని, అందుకోసం ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని పి.మధును కోరారు. ఆయనను కలిసిన వారిలో సిపిఎం బండి ఆత్మకూరు మండల కార్యదర్శి రత్నమయ్య, బాధితులు మహమ్మద్ రఫీ, జావిద్, వెల్డింగ్ భాష, వెంకటేష్, చాంద్ భాషా తదితరులు ఉన్నారు.

తొలగించిన విజయ పాల డైరీ కార్మికులను విధుల్లోకి తీసుకునేలా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలి

నంద్యాల అర్బన్ : విజయ పాల డైరీలో ఈ ఏడాది సెప్టంబర్ 5 నుండి తొలగించిన తొమ్మిది మంది కార్మికులను విధుల్లోకి తీసుకునేలా ప్రభుత్వంపై వత్తిడి తీసుకురావాలని పాల డైరీలో పని చేస్తున్న కార్మికులు సిపిఎం రాష్ట్ర మాజీ కార్యదర్శి పి.మధును కలిసి విన్నవించారు. సోమవారం ఆయనకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బాధిత కార్మికులు మాట్లాడుతూ రాయలసీమ విజయ స్టాఫ్ అండ్ వర్కర్స్ కార్మికులు యూనియన్ పెట్టుకున్నందుకు తమను అన్యాయంగా తొలగించారని చెప్పారు. యూనియన్ పెట్టొద్దని చైర్మన్, ఎండిలు చెబుతున్నారని తెలిపారు. స్పందన ద్వారా ఎస్పీ, జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేయగా వారు లేబర్ డిపార్ట్మెంట్‌కు అప్పగించారని, సమస్యను పరిష్కారం చేయకుండా వాయిదాలపై వాయిదాలు వేస్తున్నారని తెలిపారు. ఇటీవల 9 మందికి గాను ఆరు మందికి ట్రాన్స్ఫర్ చేస్తూ ఆర్డర్స్ పోస్ట్ ద్వారా పంపారని తెలిపారు. చాలీచాలని జీతాలతో కుటుంబాలను పోషించుకోవడమే కష్టంగా మారిందని, మా కుటుంబాలను ఆదుకోవాలని, ట్రాన్స్‌ఫర్ రద్దు చేసి, విధుల్లోకి తీసుకునేలా ప్రభుత్వంతో మాట్లాడి చర్యలు తీసుకొని న్యాయం చేయాలని కోరారు.

సిపిఎం రాష్ట్ర మాజీ కార్యదర్శి పి.మధుకు సమస్యను విన్నవిస్తున్న బాధితులు



ఇరిగెల సోదరులతో ఎమ్మెల్యే గంగుల

అభివృద్ధే లక్ష్యంగా పాలన : ఎమ్మెల్యే

ఆళ్లగడ్డ : రాష్ట్రంలో అభివృద్ధే లక్ష్యంగా పాలన కొనసాగుతున్నదని ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్రారెడ్డి పేర్కొన్నారు. మండలంలోని ఎస్.లింగందిన్నె గ్రామంలో గడప గడపకు ప్రభుత్వ కార్యక్రమం గ్రామ సర్పంచ్ ఇరిగెల విశ్వనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటింటికి వెళ్లి ప్రజలకు ప్రభుత్వం ద్వారా ఇప్పటివరకు అందిన సంక్షేమ పథకాల గురించి వివరించారు. గ్రామస్తులు పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా వాటిని పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపిడివో సుబ్బారెడ్డి, వైసిపి సీనియర్ నాయకులు ఇరిగెల రామచంద్రారెడ్డి, ఇరిగెల ప్రతాప్ రెడ్డి, ఎంపిపి గజ్జల రాఘవేంద్ర రెడ్డి, గంగుల రామిరెడ్డి, శివ నాగిరెడ్డి, అంజి, ఇరిగెల యువసేన పాల్గొన్నారు.

గిరిజన రైతులకు కోడెదూడలు పంపిణీ

శ్రీశైలం : గిరిజన రైతులకు శ్రీశైల దేవస్థానం గోశాల నుండి కోడెదూడలను ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి, దేవస్థానం ఇఒ లవన్న సోమవారం పంపిణీ చేశారు. వ్యవసాయం చేసుకునే గిరిజన రైతులు తెలంగాణ రాష్ట్రంలోని మహబూబ్ నగర్, ఏపిలోని ప్రకాశం జిల్లాల నుండి 20 మంది గిరిజన రైతులు పాల్గొనగా, లాటరీ సిస్టం ద్వారా రైతులను ఎంపిక చేసి కోడె దూడలను పంపిణీ చేశారు. 20 మంది గిరిజన రైతులకు ఒక్కొక్క రైతుకు రెండు కోడె దూడలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ బోర్డు సభ్యులు, దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

'బాల అకాడమీ'లో మేడం క్యూరీ జయంతి

నంద్యాల : నంద్యాలలోని బాల అకాడమీ పాఠశాలలో సోమవారం ఘనంగా మేడం క్యూరీ జయంతి వేడుకలు నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ ఎంజివి రవీంద్రనాథ్, ప్రిన్సిపల్ మాధవీలతలు మేడం క్యూరీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఒక ప్రసిద్ధ భౌతిక, రసాయనిక శాస్త్రవేత్త, రెండు నోబెల్ బహుమతులు ప్రప్రథమంగా అందుకున్న మహిళ మేరీ క్యూరీ అన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ హరి చందన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మేడం క్యూరి చిత్ర పటానికి పూల మాల వేసి నివాళ్ళు అర్పిస్తున్న దృశ్యం

నాడు-నేడు పనుల్లో నిర్లక్ష్యం వీడాలి : కలెక్టర్

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

రెండో దశ మనబడి నాడు-నేడు పనుల్లో నిర్లక్ష్యం లేకుండా నిర్దేశించిన గడువు లోపు పూర్తి చేసేందుకు శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ సామూన్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రెండో దశ మన బడి నాడు-నేడు పనుల పురోగతిపై మండల విద్యాశాఖ అధికారులు, సిఆర్పిలు, సమగ్ర శిక్ష ఇంజనీర్లతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎంఇఒలు పాఠశాలలో జరుగుతున్న పనుల నాణ్యతను పరిశీలించాలన్నారు. పూర్తయిన పనులకు సంబంధించి ఎప్పటికప్పుడు ఖర్చు వివరాల బిల్లులను అంతర్జాలంలో నమోదు చేయాలన్నారు. అవసరమైన ఇసుక, సిమెంటు కొరత లేకుండా ఎప్పటికప్పుడు ఇండెంట్లు ఇచ్చి తెప్పించుకోవాలని ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో డిఇఒ అనురాధ, పంచాయతీరాజ్ ఎస్ఈ రామ్మోహన్, సెక్టోరల్ అధికారి లలిత, స్త్రీ శిశు సంక్షేమ శాఖ పిడి లీలావతి, సమగ్ర శిక్ష అధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ సామూన్

'గడప గడప' కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

- వైసిపి మండల కన్వీనర్ అంబటి గురువిరెడ్డి

కొలిమిగుండ్ల : కొలిమిగుండ్ల మండలంలో నేడు, రేపు జరిగే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వైసిపి మండల కన్వీనర్ అంబటి గురువిరెడ్డి నాయకులను, కార్యకర్తలను కోరారు. సోమవారం ఆయన మాట్లాడుతూ తోళ్ల మడుగు, ఉమ్మాయపల్లి, అబ్దుల్లాపురం, కోరుమానుపల్లి గ్రామాల్లో జరిగే కార్యక్రమంలో ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి పాల్గొంటారని తెలిపారు. మండలంలోని సర్పంచులు, ఎంపిటిసిలు, నాయకులు కార్యకర్తలు పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు.

శ్రీశైలంలో లక్ష దీపోత్సవం

- పుష్కరిణి హారతి - జ్వాలా తోరణం
- కార్తీక పూజలు నిర్వహించిన మంత్రి రోజా
- భక్తులతో కిక్కిరిసిన ఆలయాలు

శ్రీశైలంలో కార్తీక పూజలు చేస్తున్న మంత్రి రోజా

ప్రజాశక్తి - శ్రీశైలం

కార్తీక మాసం పౌర్ణమి, రెండవ సోమవారం సందర్భంగా శ్రీశైలం క్షేత్రంలో లక్ష దీపోత్సవం, పుష్కరిణి హారతి, జ్వాలా తోరణం కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. దేవస్థానం పుష్కరిణి వద్ద వివిధ రకాల విద్యుత్ దీపోత్సవాలను ఏర్పాటు చేశారు. స్వామి అమ్మవార్లను పల్లకిలో పుష్కరిణి వద్దకు తీసుకొచ్చి పుష్కరిణి వద్ద హారతి కార్యక్రమాలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని దీపోత్సవం నిర్వహించారు. పాతాళ గంగలో కృష్ణవేణి నది విగ్రహానికి పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

కార్తీక పూజలు నిర్వహించిన మంత్రి రోజా : కార్తీక పౌర్ణమి సందర్భంగా భ్రమరాంబ, మల్లికార్జున స్వామి వారిని పలువురు ప్రముఖులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్ర టూరిజం శాఖ మంత్రి రోజా స్వామి అమ్మవార్లను దర్శనం చేసుకొని, కార్తీక పూజలు చేశారు. అలాగే శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి కుటుంబ సమేతంగా స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు.

కార్తీక దీప శోభలో మహానంది పుణ్య క్షేత్రం

మహానంది : ప్రముఖ శైవ క్షేత్రం మహానంది పుణ్యక్షేత్రంలో కార్తీకమాసం రెండవ సోమవారం భక్తులతో కిక్కిరిసిపోయింది. భక్తుల రద్దీ దృష్ట్యా అధికారులు ప్రత్యేక దర్శనం ఏర్పాట్లు చేశారు. ఆలయ అధికారులు వేకువజామున 4 గంటల నుండి ఆలయ దర్శనాలు ఏర్పాటు చేశారు. మధ్యాహ్నం హైదరాబాద్ వాసులు శ్రీశైలం గౌడ్ పర్యవేక్షణలో భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. **ఆళ్లగడ్డ :** పట్టణ సమీపంలోని కాచింతల క్షేత్రంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా కాశి విశ్వనాథ స్వామి,పార్వతి అమ్మవారి కళ్యాణం కన్నుల పండుగగా జరిగింది. భక్తులు వకులా నదిలో స్నానం చేసి స్వామివారిని దర్శించుకుని పూజలు జరిపి స్వామి కళ్యాణంలో పాల్గొన్నారు. స్థానిక కాచింతల క్షేత్రంలో కార్తీక పౌర్ణమి సోమవారాన్ని పురస్కరించుకొని బిజెపి తాలుకా బాధ్యులు భూమా కిషోర్ రెడ్డి పూజలు నిర్వహించారు. **కొలిమిగుండ్ల :** కొలిమిగుండ్లలో శ్రీ లలిత సుందరేశ్వర స్వామి దేవస్థానంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా వేద పండితులు ఆలూరి రాఘవేంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో జ్వాలతోరణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. వైసిపి నాయకులు పేరం సత్యనారాయణరెడ్డి, పేరం బయపురెడ్డి, పేరం నందకిషోర్ రెడ్డి, పేరం సూర్య నారాయణరెడ్డి, గొర్రెల పెంపకదారుల సంఘం జిల్లా డైరెక్టర్ బి జయరాముడు యాదవ్‌లు జ్వాలా తోరణం మహోత్సవంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో భజన బృందం సభ్యులు బయపు రెడ్డి కృష్ణమూర్తి, మల్లికార్జునరెడ్డి, సూర్యనారాయణ రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు. **కొత్తపల్లి :** మండలంలోని సప్త నదుల సంగమేశ్వర ఆలయంలో, ఆలయ పురోహితులు తెలకపల్లి రఘు రామ శర్మ ఆధ్వర్యంలో కార్తీక సోమవారం సందర్భంగా మహిళలు ప్రత్యేక పూజలు చేశారు. కార్తీక పౌర్ణమి చంద్రోదయ వేళ నది దీపోత్సవమును శారదా సంగమేశ్వర స్వామి, ఉమామహేశ్వర స్వామి వారికి పూజలు చేశారు. **ఉయ్యాలవాడ :** ఉయ్యాలవాడలోని అగస్తేశ్వర స్వామి దేవస్థానంలో ధార్మిక సప్తాహ కార్యక్రమాల ముగింపు సందర్భంగా సోమవారం ఉదయం సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం, సాయంత్రం కార్తీక దీపోత్సవం ఘనంగా నిర్వహించారు. మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు బుడ్డా భాగ్యమ్మ, మాజీ సర్పంచి పోచా రాధాకృష్ణా రెడ్డి, ధర్మ ప్రచార మండలి సభ్యులు ముసాని విశ్వనాథ రెడ్డి, అర్చకులు టి.కృష్ణమోహన్, భజన మండలి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు. **రుద్రవరం :** మండల కేంద్రం రుద్రవరంతో పాటు పలు గ్రామాలలో కార్తీక మాస వేడుకలు ఘనంగా జరిగాయి. ఆలయాలలో ఉదయం నుంచే భక్తులు భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. **బనగానపల్లె :** మండలంలోని యాగంటి శ్రీ ఉమామహేశ్వర స్వామి దేవస్థానం భక్తులతో కిక్కిరిసిపోయింది. యాగంటి శ్రీ ఉమామహేశ్వర స్వామి కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. టిటిడి పాలకమండలి సభ్యులు, పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో లక్ష దీప మహోత్సవాన్ని నిర్వహించారు. తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ వైవి సుబ్బారెడ్డి దంపతులు, పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి, సతీమణి కాటసాని ఉమామహేశ్వరమ్మ, బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, సతీమణి కాటసాని జయమ్మ వీరితోపాటు లక్ష జంటలు లక్ష దీప మహోత్సవంలో పాల్గొన్నారు. అఖండ జ్యోతిని టిటిడి చైర్మన్ వైవి సుబ్బారెడ్డి, తిరుమల తిరుపతి కార్యనిర్వహణ అధికారి ఎ.వి .ధర్మారెడ్డి, నంద్యాల పార్లమెంట్ సభ్యులు పోచా బ్రహ్మానందరెడ్డి, పాణ్యం, బనగానపల్లె ఎమ్మెల్యేలు కాటసాని రాంభూపాల్ రెడ్డి, కాటసాని రామిరెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డిలు ప్రారంభించారు. అనంతరం తిరుమల తిరుపతి దేవస్థానం వారి ఆధ్వర్యంలో లక్షదీప మహోత్సవం నిర్వహించారు.

యాగంటి దేవస్థానంలో కార్తీక దీపాలను వెలిగిస్తున్న మహిళలు

ఉయ్యలవాడలో..

ఊయలసేవలో పాల్గొన్న వైసిపి నాయకులు పేరం బ్రదర్స్

ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు : ఎస్‌పి

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి హెచ్చరించారు. సోమవారం నంద్యాల సబ్ డివిజన్ సంబంధించి ఎన్ఫోర్స్మెంట్‌లో భాగంగా వాహనాల తనిఖీలు, విజిబుల్ పోలీసింగ్ నిర్వహించారు. నంద్యాల సబ్ డివిజన్ డీస్పీ మహేశ్వర్ రెడ్డి అధ్వర్యంలో నాటుసారా, అక్రమ మద్యం, పిడిఎస్ రైస్, నిషేధిత గుట్కా కైని మొదలైన వాటి గురించి వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని అవగాహన కల్పించారు.

నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

- రైతు సంఘం

ప్రజాశక్తి - ఆత్మకూరు

నకిలీ విత్తనాలు, అతి వృష్టితో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని ఆత్మకూరు రైతు సంక్షేమ సంఘం అధ్యక్షుడు టపాల్ అష్రఫ్ అలీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఆత్మకూరులోని రైతు సంక్షేమ సంఘం కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అకాల వర్షాల వల్ల పత్తి రైతులు తీవ్రంగా నష్టపోయారని వారిని ఆదుకోవాలని కోరారు. ఆత్మకూరు మండలాన్ని కరువు మండలంగా గుర్తించి, బీమా జాబితాలో నమోదు చేసి రైతులకు అండగా నిలవాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో రైతు సంఘం నాయకులు వాకిటి శ్రీను, బషీర్, రఫీక్, నాగరాజు, మురహరి, అజ్మతుల్లా, హుస్సేన్ ముత్తు, రైతులు పాల్గొన్నారు.

భూమి పూజ చేస్తున్న దృశ్యం

డిగ్రీ కళాశాలలో టాయిలెట్ల నిర్మాణానికి భుమిపూజ

ప్రజాశక్తి నంద్యాల కలెక్టరేట్

నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవి చంద్ర కిషోర్ రెడ్డి మిత్రులు లారస్ లాబ్స్ కంపెనీకి చెందిన సత్యనారాయణ చావ, సౌమ్య, చంద్రకాంత్‌ల ఆర్థిక సహకారంతో రూ.25 లక్షల వ్యయంతో పిఎస్‌సి, కెవిఎస్‌సి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 12 టాయిలెట్స్, వెయిటింగ్ రూమ్ నిర్మాణానికి సోమవారం కళాశాల ప్రిన్సిపాల్ డా. శశికళ, వైస్ ప్రిన్సిపాల్ శైలజరాణిలు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలలో విద్యార్థినులకు సరైన టాయిలెట్స్ లేక ఇబ్బందులు పడుతున్న విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లామన్నారు. స్పందించిన ఎమ్మెల్యే టాయిలెట్స్ ఏర్పాటుకు సహకారం అందించారని తెలిపారు. కళాశాల విద్యార్థుల, అధ్యాపకుల తరుపున ఎమ్మెల్యేకు, వారి మిత్ర బృందానికి ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో డా. గంగన్న, అధ్యాపకులు పాల్గొన్నారు.

తొలగించిన కార్మికులను విధుల్లోకి తీసుకోవాలి

నంద్యాల అర్బన్ : డోన్ మున్సిపాలిటీలో తొలగించిన కార్మికులను వెంటనే మళ్లీ విధుల్లోకి తీసుకోవాలని సిపిఐ, ఏఐటి యుసి నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం నంద్యాల కలెక్టరేట్‌లోని స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌కు కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. సిపిఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు, జిల్లా సహాయ కార్యదర్శి బాబా ఫక్రుద్దీన్, ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి సుంకయ్య, నియోజకవర్గం అధ్యక్షులు పుల్లయ్య, కార్మికులు పాల్గొన్నారు.

పగిడ్యాలలో పని చేయని 'వీసీ'

- నాలుగు నెలలుగా కనిపించని 'స్పందన'
- మండల ప్రజలకు తప్పని తిప్పలు

ప్రజాశక్తి - పగిడ్యాల

గత 4 నెలల నుంచి పగిడ్యాల తహాశీల్దార్ కార్యాలయంలో విడియోకాన్ఫరెన్స్ పని చేయాడంలేదు. పగిడ్యాల తహాశీల్దార్ కార్యలయంలో విడియోకాన్ఫరెన్స్ పని చేయక పోవడంతో ప్రతి సోమవారం విడియో కాన్ఫరెన్స్‌కు నందికొట్కూరులోని తహాశీల్దార్ కార్యలయంలో పగిడ్యాల మండల అధికారులు హజరవుతున్నారు. ప్రజా సమస్యలు పరిష్కరానికి ప్రతి సోమవారం మండల కేంద్రంలో తహాశీల్దార్ కార్యలయంలో మండంల స్థాయి అధికారులు తప్పనిసరిగా హజరై ఆయా శాఖ అధికారులు పరిష్కరించాలని ప్రభుత్వం ఆదేశించింది. స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కార్యయం నుంచి జిల్లాలోని ప్రతి మండలంలో విడియోకాన్ఫరెన్స్ ద్వారా ప్రజల సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వం ఆదేశాలు జారి చేసింది. తమసమస్యల పరిష్కరం కోసం మండల ప్రజలు సుదూర ప్రాంతల నుండి వ్యయప్రయాసలతో తహాశీల్దార్ కార్యాలయానికి వస్తే వీడియో కాన్ఫరెన్స్‌లో అధికారులు లేకపోవడంతో తమ సమస్యలు ఎవరికి చేప్పు కోవలని తెలిక ప్రజల వేనుదిరిగి పోతున్నారు. స్పందన కార్యక్రమం నిర్వహించాడంలేదా అని ప్రజలు స్థానిక సిబ్బందిని అడిగితే నందికోట్కూరులో స్పందన నిర్వహిస్తున్నారని సమదానం చెప్పుతున్నారు. ఇక్కడ విడియో కాన్ఫరెన్స్ పని చేయడం లేదని అందుకు నందికొట్కూరులో స్పందనకు హజరవుతున్నారని సిబ్బంది చేప్పుతన్నారు. నాలుగు నెలల నుంచి విడియో కాన్ఫరెన్స్ పనియ చేయక పోవడం పై ప్రజల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఒకటి రెండు రోజులో విడియో కాన్ఫరెన్స్‌ను రిపేరి చేయించాల్సిన తహాశీల్దార్ పట్టించుకోక పోవడంపై ప్రజల అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైన పగిడ్యాల తహాశీల్దార్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్‌ను రిపేరి చేయించి సమస్యలు పరిష్కరించాలని మండల ప్రజలు కోరుతున్నారు.



పని చేయాని విడియోకాన్ఫరెన్స్ కాలి కుర్చిలు దర్శనం

కౌలుదారు చట్టాలను అమలు చేయాలి : కౌలు రైతు సంఘం

బండిఆత్మకూర్ : రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వం కౌలు రైతులకు కౌలుదారి చట్టం అమలు చేయాలని కౌలు రైతుల సంఘం జిల్లా అధ్యక్షుడు మార్క్ డిమాండ్ చేశారు. సోమవారం బండిఆత్మకూరు మార్కెట్ ఆవరణలో మార్క్ అధ్యక్షతన కౌలు రైతుల సంఘం మూడో మహాసభ నిర్వహించారు. మొదట అమరులైన కామ్రేడ్స్ షడ్రక్ రామకష్ణ సంతాప తీర్మానం కౌలు రైతుల సంఘం జిల్లా కార్యదర్శి సామన్న ప్రవేశపెట్టడం జరిగింది. కౌలు రైతుల సంఘం ఆధ్వర్యంలో సంఘం తీసుకునే నిర్ణయాలు నివేదికలను ప్రవేశపెట్టడం జరిగింది. ఈ నివేదికను చదివి వినిపించి సభలోని కౌలు రైతులందరూ ఏకీభవించారు. అనంతరం మార్క్ మాట్లాడుతూ కౌలు రైతుల హక్కులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కాలురాస్తున్నాయని పేర్కొన్నారు. రాష్ట్రంలో 80 శాతం మంది కౌలు రైతులు వ్యవసాయం చేస్తున్నారని, వారికి నష్టపరిహారం, వ్యవసాయ రుణాలు, సబ్సిడీ పథకాలు అమలు పరచాలని డిమాండ్ చేశారు. రైతు సంఘం జిల్లా నాయకులు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ యజమానులు కౌలు రైతులకు భూములు ఇచ్చి ప్రభుత్వం నుండి వచ్చే రాయితీలను పొందుతున్నారని అన్నారు. వ్యవసాయం చేసే కౌలు రైతులు మాత్రం పకృతి వైపరీత్యాలకు పంటలు నష్టపోయి నష్టాల ఊబిలో కూరుకుపోతున్నారని అన్నారు. ప్రభుత్వం పకడ్బందీగా కౌలుదారి చట్టం అమలు చేసి కౌలు రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కౌలు రైతుల సంఘం ఆధ్వర్యంలో సంఘటిత పోరాటాలు చేసి కౌలు రైతుల హక్కులను కాపాడుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు గోపాలకృష్ణ, గౌండ సంఘం మండల అధ్యక్షుడు చాంద్ బాషా, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు సుబ్బరాయుడు, సిపిఎం మండల కార్యదర్శి రమణయ్య, రైతు సంఘం జిల్లా నాయకులు సుధాకర్, గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు నరసింహ నాయక్, సిపిఎం సీనియర్ నాయకులు రామచంద్రుడు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

కౌలు రైతుల మూడవ మహాసభలో మాట్లాడుతున్న మార్క్

సిసి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

ప్రజాశక్తి - ఆత్మకూర్

14వ ఆర్థిక సంఘం నిధులతో 20వ వార్డు పరిధిలో రూ.9.50 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఆత్మకూరు మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు ఎంఏ రషీద్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్మన్ డాక్టర్ మారుఫ్ ఆసియా చొరవతో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని అన్నారు. పట్టణంలో నెలకొన్న సమస్యలపై వార్డు కౌన్సిలర్లు ప్రజలు తమ దృష్టికి తెస్తే పనులు చేసేవిధంగా కృషి చేస్తామని అన్నారు. పట్టణ సమస్యలపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ కొనసాగిస్తూనే ఉంటామని తెలిపారు. పట్టణ అభివద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న నిధులను కౌన్సిల్ తీర్మానంలో ఆమోదం తెలిపి అభివద్ధి పనులు కొనసాగిస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో 20వ వార్డు కౌన్సిలర్ రంగస్వామి, మున్సిపల్ ఏఈ వీరేష్, వర్క్ ఇన్స్పెక్టర్ మురహరి రాజేష్, కాంట్రాక్టర్ రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

నిర్మాణ పనులు ప్రారంభిస్తున్న దృశ్యం

దస్తగిరి స్వామికి ఫాతెహాలు సమర్పిస్తున్న టిడిపి నాయకులు

దస్తగిరి స్వామికి టిడిపి నేతలు పాతెహాలు

చాగలమర్రి : పట్టణంలోని కోటగడ్డ వీధిలో వెలసిన దస్తగిరిస్వామికి టిడిపి నాయకులు సోమవారం ప్రత్యేక ఫాతెహాలు సమర్పించారు. టిడిపి రాష్ట్ర మైనార్టీసెల్ ఉపాధ్యక్షులు అన్సర్ బాషా ఆధ్వర్యంలో స్థానిక దర్గాలో పాతెహాలు సమర్పించారు. రాబోయే రోజుల్లో టిడిపి అధికారం చేపట్టాలని కోరుకున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నంద్యాల బీసీసెల్ స్పోక్ పర్సన్ సల్లానాగరాజు, టీఎన్టీయూసీ కార్యదర్శి గుత్తినరసింహులు, నాయకులు కొలిమి ఉసేన్వలి, కొలిమి షరీఫ్, అలం సాగారి మౌలాలి, హనీఫ్ కింగ్ ఉసేన్, బషీర్, ఓబులేసు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఇఇ రమణా రెడ్డి

విద్యుత్ శాఖలో ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు : ఇఇ

ప్రజాశక్తి - మహానంది

విద్యుత్ శాఖలో ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ఆ శాఖ ఈఈ రమణారెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండలంలోని బుక్కాపురం విద్యుత్ సబ్ స్టేషన్‌లో 'ప్రమాదాల నివారణ ' అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ గణాంకాల ప్రకారం ఏటా దేశవ్యాప్తంగా 1500 నుండి 2500 మంది విద్యుత్ ప్రమాదాల బారిన పడుతున్నట్లు చెప్పారు. ప్రమాదాల నివారణలో మన రాష్ట్రం పదవ స్థానంలో ఉన్నట్లు తెలిపారు. సబ్ స్టేషన్‌లో పనిచేసే సిబ్బంది విద్యుత్తు ఆఫ్ ఆన్ చేసే సమయంతో పాటు విద్యుత్ అంతరాయం కలిగినప్పుడు పొలాల్లో, గ్రామాల్లో పనిచేసే సమయంలో జాగ్రత్తలు తీసుకోకుంటే ప్రమాదం నివారించే అవకాశం ఉందన్నారు. అంతకుముందు హయగ్రీవ ఆచారి కార్తీక మాసం విశిష్టతను వివరించారు. అనంతరం హయగ్రీవ ఆచారిని సత్కరించారు. కార్యక్రమంలో కోవెలకుంట్ల డివిజన్ ఏడి ఖాజావలి, నంద్యాల ఏఈ శ్రీనివాసులు, మహానంది ఏఈ ప్రభాకర్ రెడ్డి, ఎంపీపీ బుడ్డారెడ్డి యశస్విని రెడ్డి, మహానంది దేవస్థానం చైర్మన్ మహేశ్వర్ రెడ్డి, గాజులపల్లి రవి తదితరులు పాల్గొన్నారు.

నాటుసారా బట్టిపై దాడులు

- 150 లీటర్ల బెల్లం ఊట ధ్వంసం

బనగానపల్లె : మండలంలోని పసుపుల తాండ గ్రామం ఊరు బయట నాటుసారా బట్టిపై స్పెషల్ ఎన్ఫోర్స్‌మెంట్ బ్యూరో అధికారులు దాడులు చేసింది. ఈ సందర్భంగా 15 లీటర్ల నాటు సారాయిని సీజ్ చేసి, 150 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేసి, ఇద్దరినీ అరెస్టు చేశామని స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో సిఐ సుభాషిణి తెలిపారు. అంతకుముందు పసుపుల తాండలో కార్డెన్ సర్చ్, పరివర్తన 2.0 అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ సుభాషిణి మాట్లాడుతూ నాటు సారా తయారీ రవాణా విక్రయం చేసిన వారిపై కేసులో నమోదు చేయబడతాయని, కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

నాటు సారాపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

నేడు జిల్లా జూనియర్ ఖోఖో జట్ల ఎంపిక

ప్రజాశక్తి - ఆత్మకూర్

కర్నూలు, నంద్యాల జిల్లాల (ఉమ్మడి జిల్లా) జూనియర్ ఖోఖో జట్ల ఎంపిక ఆత్మకూర్ ప్రభుత్వ పాఠశాల క్రీడామైదానం నందు మంగళవారం నాడు నిర్వహించనున్నట్లు ఖోఖో జిల్లా అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ పోటీలలో పాల్గొనే క్రీడాకారులు వయస్సు, బరువు, ఎత్తు. మొత్తము 250 పాయింట్లు కలిగి ఉండాలన్నారు. వయసు 18 సంవత్సరాల లోపు కలిగి, 2005వ సంవత్సరము జన్మించి ఉండాలన్నారు.

ఇక్కడ ఎంపికైన క్రీడాకారులకు డిసెంబర్ 9,10,11 తేదీలలో ఆత్మకూరులో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో కర్నూలు జిల్లా ఖో -ఖో అసోసియేషన్ అధ్యక్షులు టి. శంకర్, ఖో ఖోఅసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పి .ప్రభాకర్ పాల్గొన్నారు.

వినతి పత్రం ఇస్తున్న సిఐటియు నాయకులు

స్వచ్ఛ భారత్ కార్మికులకు పెండింగ్ వేతనాలు ఇవ్వాలి : సిఐటియు

బండి ఆత్మకూర్ : స్వచ్ఛభారత్ కార్మికులకు పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని కార్మికులు డిమాండ్ చేశారు. సోమవారం నాడు స్పందన కార్యక్రమంలో స్వచ్ఛభారత్ కార్మికులు సిఐటియు మండల కార్యదర్శి రత్నమయ్య ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్మికుల సంఘం ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రత్నమయ్య, ప్రకాష్ మాట్లాడుతూ 14 నెలల నుండి వేతనాలు లేక పారిశుధ్య కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. పనిచేయించుకొని జీతాలు చెల్లించడంలో మీనా వేషాలు లెక్కించడం తగదని అన్నారు. వెంటనే పెండింగ్ జీతాలు చెల్లించేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు రామచంద్రుడు, వ్యవసాయ కార్మిక సంఘం సుబ్బరాయుడు, డేవిడ్, పారిశుధ్య కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

భక్తులతో కిటకిటలాడిన కొత్తూరు క్షేత్రం

పాణ్యం : మండలంలోని ప్రముఖ శైవక్షేత్రం కొత్తూరు సుబ్బారాయుడు స్వామి దేవస్థానం సోమవారం సామూహిక వడిబియ్యం భక్తులతో కిటకిటలాడింది. సామాజిక మాధ్యమాల్లో ఈ వార్త దావానంలా వ్యాపించడంతో దాదాపు వేల సంఖ్యలో భక్తులు క్షేత్రానికి తరలి వచ్చారు. దీనికి తోడు కార్తీక సోమవారం కావడంతో రద్దీ విపరీతంగా పెరిగింది. సిబ్బంది కొరత వల్ల టోకెన్లు పంపిణీలో గందర గోళం నెలకొనడంతో తోపులాట జరిగింది. సమాచారం అందుకున్న వెంటనే పాణ్యం ఎస్ఐ సుధాకర్ రెడ్డి, సిబ్బంది అక్కడికి చేరుకుని కార్యక్రమాన్ని సజావుగా జరిపించారు. కార్యక్రమంలో పుల్లయ్య స్వామి శర్మ, వీరయ్య స్వామి శర్మ, నారాయణ స్వామి శర్మ, కిట్టయ్య స్వామి, సురేష్ శర్మ, దేవస్థానం ఇ రామకృష్ణ, సిబ్బంది సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

పెద్దకంబలూరులో పారిశుధ్య పనులు

రుద్రవరం : మండలంలోని పెద్ద కంబలూరు గ్రామంలో సోమవారం టిడిపి నాయకుడు ఎర్రం ప్రతాపరెడ్డి , సర్పంచ్ పగిడి ప్రభావతమ్మ, నాయకుడు ప్రసాద్ ఆధ్వర్యంలో పారిశుధ్య పనులు చేపట్టారు. వీధుల్లో పేరుకుపోయిన మట్టి, చెత్తాచెదారాన్ని తొలగించి గ్రామ వెలుపలకు తరలించారు. మురికి నీరు నిలువ ఉన్నచోట శుభ్రం చేయించి బ్లీచింగ్ పౌడర్, వేస్ట్ ఆయిల్, క్రిమిసంహారక మందును చల్లించారు. గ్రామ ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, దోమలను నివారించుకోవాలని ఈ సందర్భంగా వారు కోరారు.

కురుకుందలో ఫ్యామిలీ ఫిజిషియన్ సేవలు

ఆత్మకూరు : ఫ్యామిలీ ఫిజియన్ సేవలను డాక్టర్ గోపాల్ నాయక్, మెడికల్ ఆఫీసర్ పిహెచ్‌సి కొట్టాల చెరువు వారి ఆధ్వర్యంలో కురుకుంద గ్రామంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రజలకు పలు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కల్లూరి పెద్ద మస్తానయ్య, సీనియర్ ట్రీట్మెంట్ సూపర్వైజర్, సౌజన్య రాణి సీనియర్ ల్యాబ్ సూపర్వైజర్, తదితరులు పాల్గొన్నారు.

ముచ్చట్ల రహదారిని ప్రారంభించిన మంత్రి బుగ్గన

ప్రజాశక్తి - బేతంచర్ల

మండలంలోని ఆర్ఎస్ రంగాపురం గ్రామం పరిధిలో వెలిసిన ప్రముఖ శైవ క్షేత్రమైన శ్రీ ముచ్చట్ల మల్లికార్జున, భ్రమరాంబిక దేవస్థానానికి, హెచ్ కొట్టాలా స్టేజి నుండి మూడున్నర కిలోమీటర్లు మేరా వేసిన తారు రోడ్డును ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి సోమవారం ప్రారంభించారు. ముందుగా పార్టీ కార్యకర్తలతో హెచ్ కొటాల స్టేజి నుండి మూడున్నర కిలోమీటర్లు పాదయాత్ర నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయనకు పార్టీ శ్రేణులు స్వాతం పలికారు. అనంతరం దేవస్థానం చేరుకున్న మంత్రి జడ్పిటిసి చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి,బేతంచర్ల ఎంపిపి నాగ భూషణం రెడ్డి, ఆర్ఎస్ రంగాపురం గ్రామ సర్పంచ్ గుమ్మగాళ్ల రాజు, ఆర్ అండ్ బి అధికారులు పంచాయతీరాజ్ అధికారులతో రోడ్డును ప్రారంభించారు. అనంతరం వేద పండితులు మద్దిలేటి స్వామి ఆలయం ఈవో పాండు రంగారెడ్డి, బేతంచెర్ల గ్రూప్ టెంపుల్ ఈవో మద్దిలేటి ఆధ్వర్యంలో ఆలయ మర్యాదలతో ఆర్థిక మంత్రికి స్వాగతం పలికారు. స్వామివారి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి శేష వస్త్రాలను తీర్థప్రసాదాలను జ్ఞాపకాలను మంత్రికి అందజేశారు. ఈ కార్యక్రమంలో బేతంచెర్ల నగర పంచాయతీ చైర్మన్ చలం రెడ్డి, తాసిల్దార్ నరేంద్ర రెడ్డి, ఎంపీటీసీ మునీశ్వర్ రెడ్డి, రామచంద్రుడు,కాంత రెడ్డి, ఎంపీటీసీ సుబ్బలక్ష్మి, ఈ ఈ శ్రీధర్ రెడ్డి, మూర్తు జావలి, ఎస్ కాజా,వెంకటేశ్వర్లు,అధిక సంఖ్యలో ప్రజలు కార్యకర్తలు పాల్గొన్నారు.

శిలాఫలకంను ఆవిష్కరిస్తున్న మంత్రి బుగ్గన్న, జడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపి రెడ్డి, తదితరులు

ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రజా సమస్యల

పరిష్కారానికి పోరాడే వారిని గెలిపించండి

ప్రజాశక్తి - బనగానపల్లె

ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడే వారిని గెలిపించాలని బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ విద్యార్థి యువజన సమాఖ్య జిల్లా అధ్యక్షులు పెరుగు శివకృష్ణ యాదవ్ పేర్కొన్నారు. పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న డాక్టర్ పోతుల నాగరాజు, కత్తి నరసింహారెడ్డిలకు మద్దతుగా సోమవారం బనగానపల్లెలోని వాసవి పాలిటెక్నిక్ కళాశాలలో, కోవెలకుంట్లలోని ప్రభుత్వ పాఠశాలలో, ప్రైవేట్ పాఠశాలల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులు, కర్షకులు, ఉద్యోగ, ఉపాధ్యాయులు, స్కీం వర్కర్లకు మద్దతుగా శాసనమండలిలో పోరాటం చేస్తున్న పిడిఎఫ్ ఎమ్మెల్సీల మద్దతుతో పోటీ చేస్తున్న పోతుల నాగరాజు, కత్తి నరసింహారెడ్డిలను గెలిపించాలని కోరారు కార్యక్రమంలో సమాఖ్య జిల్లా జిల్లా కార్యదర్శి నక్క రాజేష్, బిసి సెల్ జిల్లా అధ్యక్షులు సంపంగి వడ్డే రామకృష్ణ, వాల్మీకి రవి, రాజు, శేఖర్, ప్రతాప్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో డాక్టర్ పోతుల నాగరాజును గెలిపించాలని ప్రచారం నిర్వహిస్తున్న దృశ్యం

ఘనంగా ఆచార్య ఎన్‌జి రంగా జయంతి

ప్రజాశక్తి - నంద్యాల

నంద్యాల నంది రైతు సమాఖ్య కార్యాలయంలో ఆచార్య ఎన్‌జి రంగా 122వ జయంతి కార్యక్రమాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. సమాఖ్య అధ్యక్షులు ఉమామహేశ్వర రెడ్డి అధ్యక్షతన ముఖ్య సలహాదారు కాదరబాద్ రవీంద్రనాథ్, సభ్యులు ఆచార్య ఎన్జీరంగా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రవీంద్రనాథ్ మాట్లాడుతూ జాతీయవాది, రైతు నాయకుడు, భారత రైతాంగ ఉద్యమ పితామహుడు అయిన ఎన్జీరంగా గొప్ప రైతు నాయకుడిగా అభివర్ణించారు. శాస్త్రవేత్త కైలాసనాద్ రెడ్డి మాట్లాడుతూ ఎన్‌జి రంగా రైతు ఉద్యమంను స్వతంత్ర పోరాటంలో భాగం చేశారని అన్నారు. ఎంవి కృష్ణారెడ్డి మాట్లాడుతూ 1997లో రంగా రైతు సేవలకు గుర్తింపుగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వ్యవసాయ విశ్వవిద్యాలయంను ఎన్జీరంగా యూనివర్సిటీగా నామకరణం చేసిందన్నారు. ఓబుళపతి మాట్లాడుతూ ఆరుసార్లు లోక్ సభకు ఎన్నికై గిన్నిస్ బుక్ రికార్డు సృష్టించారని తెలిపారు. చంద్రశేఖర్ రెడ్డి మాట్లా డుతూ రైతు బాంధవుడుగా రంగా అనేక పురస్కా రాలు పొందారని తెలిపారు. ఈ సందర్భంగా అధ్యాపకులు రఫీ రాసిన ఎన్జీ రంగా జీవిత విశేషాల కరపత్రాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో పుల్లారెడ్డి, హరినాధ రెడ్డి, సుధాకర్, కొండా మోహన్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, రామేశ్వర్ రెడ్డి, చిరంజీవి రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

రైతు కృష్ణారెడ్డికి సన్మానం : ఉత్తమ రైతు కలుగొట్ల నివాసి కృష్ణారెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈయన శనగ పంటలో ఎక్కువ దిగుబడి సాధించి ఉత్తమ రైతుగా గుర్తింపు పొందారని డాక్టర్ రవీంద్రనాథ్ పేర్కొన్నారు.

రంగా చిత్రపటానికి పూలమాల వేస్తున్న దృశ్యం

ప్రభుత్వ భూములు పేదలకు పంచాలి : సిపిఐ

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

మహానంది మండలం బుక్కాపురం గ్రామం పొలిమేరకు చెందిన 4459 ఎకరాల ప్రభుత్వ భూములను బడా భూస్వాములు అధికార పార్టీనాయకుల అండ దండలతో ఆక్రమించుకొని దర్జాగా అనుభవిస్తున్నారని, వాటిని వెంటనే పేదలకు పంచాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు డిమాండ్ చేశారు. సోమవారం సిపిఐ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ధర్నా నిర్వహించారు. డిఆర్ఓ మల్లికార్జునుడికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహానంది మండలంలో అటవీ బంజరు ప్రభుత్వ భూములను భూస్వాములు అవినీతి రెవెన్యూ అధికారుల ప్రోద్భలంతో పట్టాలు చేసుకుని అనుభవిస్తున్నారని చెప్పారు. ఇప్పటికైనా ప్రభుత్వ రెవెన్యూ అధికారులు జిల్లా స్థాయిలో పాటు మహానంది మండలంలో కూడా ప్రభుత్వ భూములను గుర్తించి సాగు, ఇంటి స్థలాలకు ఇవ్వాలని లేనిపక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో గుర్తించిన భూములను స్వాధీనం చేసుకొని అర్హులైన నిరుపేదలకు పంచుతామని తెలిపారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బాబా ఫక్రుద్దీన్, బుక్కాపురం గ్రామ ప్రజలు సుగుణమ్మ, సుభాన్, నబి రసూల్, లక్ష్మీబాయి, ఈశ్వరమ్మ, సుగుణ బాయ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఖాజిలకు సన్మానం చేస్తున్న దృశ్యం

ప్రభుత్వ ఖాజీలకు సన్మానం

ప్రజాశక్తి - నందికొట్కూరు

నందికొట్కూరు పట్టణానికి ప్రభుత్వ ఖాజిలుగా నియమించబడిన ఇబ్రాహీం మౌలానా, జలాల్ మౌలానా ఆర్టీసీ బాబు, మైనార్టీ నాయకుల ఆధ్వర్యంలో సోమవారం సన్మానం చేశారు. ఈ సందర్భంగా మైనార్టీ పెద్దలు మాట్లాడుతూ బైరెడ్డి సిద్దార్థ్ రెడ్డి ప్రభుత్వ ఖాజిలుగా నియమించడంలో ఎంతగానో సమన్వయం చేసి ఏకంగా ముగ్గురికి ప్రభుత్వ ఖాజిలుగా నియమించటంలో ఎంత గానో కృషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ బాబు, 7వ వార్డు కౌన్సిలర్ నాయాబ్, 20వ వార్డు కౌన్సిలర్ హమీద్ మియ, 24వ వార్డు కౌన్సిలర్ చాంద్ బాషా, 8వ వార్డు ఇన్చార్జి శాలు బాష, వైఎస్ఆర్సీపీ మైనార్టీ అధ్యక్షులు అబుబక్కర్, కిరాణం మర్చంట్ అసోసియేషన్ నాయకులు మన్సూర్ బాష, మంజు సలామ్, మాజీ కౌన్సిలర్ జబ్బార్, గోల్డ్ షాప్ అల్తాఫ్,ఎన్టీఆర్ అబ్దుల్లా, రాకిల్, ముస్లిం మైనారిటీ నాయకుడు సలాం బాష, తదితరులు పాల్గొన్నారు.

చిన్న రాజుపాలెంలో పశువైద్య శిబిరం

ప్రజాశక్తి - బనగానపల్లె

మండలంలోని చిన్నరాజుపాలెం గ్రామంలో యాగంటి పల్లె కృషి విజ్ఞాన కేంద్రం, పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో సోమవారం ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. దూడలకు బ్రుసెల్లా వ్యాధి నివారణ టీకాలు వేశారు. వైయస్సార్ సంచార పశువాగ్యసేవ వాహనం గురించి పాడి రైతులకు అవగాహన కల్పించారు. మండల అధ్యక్షురాలు మానసవీణ, పసుపల సర్పంచి మూల మోహన్ బాబు గౌడ్, చిన్న రాజుపాలెం తాండ సర్పంచ్ లక్ష్మీ బాయ్, పశువైద్యులు డాక్టర్ రామ్ కుమార్ రెడ్డి, డాక్టర్ బ్రహ్మానంద రెడ్డి, డాక్టర్ తస్లిమ, కేవికే శాస్త్రవేత్త కృష్ణమూర్తి పాల్గొన్నారు.

అమరవీరుల ఆశయ సాధనకు ఉద్యమిద్దాం

- సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ

ప్రజాశక్తి - నంద్యాల

గిరిజన, ఆదివాసుల హక్కులకు పోరాడి విప్లవోద్యమంలో అమరులైన వారి ఆశయ సాధనకు ఉద్యమిద్దామని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు శంకర్, పిడిఎస్యు ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ఎస్ఎండి రఫీ పేర్కొన్నారు. సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు అమరవీరుల వార్షికోత్సవాలు సోమవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఎస్.చౌడప్ప అధ్యక్షతన నిర్వహించారు. కామ్రేడ్ చంద్రా పుల్లారెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

చంద్రా పుల్లారెడ్డి చిత్ర పటానికి పూలమాల వేస్తున్న దృశ్యం